ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 | పేజీలు 12





కర్నూలు నంద్యాల

భళా బాలిక...

పది ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి

17వ స్థానంలో నంద్యాల, 25వ స్థానంలో కర్నూలు

నంద్యాలలో 81.85, కర్నూలులో 66.01 శాతం ఉత్తీర్ణత

పదో తరగతి ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల జిల్లా 17వ స్థానాన్ని దక్కించుకోగా కర్నూలు జిల్లా 25వ స్థానంతో సరిపెట్టుకుంది. నంద్యాల జిల్లాలో 81.85 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురలో 79.49 శాతం, బాలికల్లో 85.57 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కర్నూలు జిల్లాలో 66.01 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురలో 60.36 శాతం, బాలికల్లో 72.21 శాతం ఉత్తీర్ణత నమోదైంది..



599 మార్కులు సాధించి నంద్యాల జిల్లా టాపర్‌గా నిలిచిన శ్రీలక్ష్మీ స్కూల్ విద్యార్థిని ఎస్.ఇస్రత్

అంకెల్లో పది ఫలితాలు..

కర్నూలు జిల్లా	
హాజరైన బాలురు	16,326
ఉత్తీర్ణులైన బాలురు	9,854
బాలుర ఉత్తీర్ణత శాతం	60.36
హాజరైన బాలికలు	14,859
ఉత్తీర్ణులైన బాలికలు	10,730
బాలికల ఉత్తీర్ణత శాతం	72.21
మొత్తం విద్యార్థులు	31,185
ఉత్తీర్ణులైన వారు	20,584
ఉత్తీర్ణత శాతం	66.01

నంద్యాల జిల్లా	
హాజరైన బాలురు	12,702
ఉత్తీర్ణులైన బాలురు	10,097
బాలుర ఉత్తీర్ణత శాతం	79.49
హాజరైన బాలికలు	11,794
ఉత్తీర్ణులైన బాలికలు	9,954
బాలికల ఉత్తీర్ణత శాతం	84.40
మొత్తం విద్యార్థులు	24,496
ఉత్తీర్ణులైన వారు	20,051
ఉత్తీర్ణత శాతం	81.85



కర్నూలు ఏపిజె అబ్దుల్ కలాం మున్సిపల్ పాఠశాల టాపర్ విద్యార్థినికి కేక్ తినిపిస్తున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి పరీక్ష ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో నంద్యాల జిల్లా 17వ స్థానాన్ని, కర్నూలు జిల్లా 25వ స్థానాన్ని దక్కించుకున్నాయి. కర్నూలు జిల్లాలో 31,185 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20,584 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 66.01 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 16,326 మంది బాలురు పరీక్ష రాయగా 9,854 మంది ఉత్తీర్ణులయ్యారు. 14,859 మంది బాలికలు పరీక్ష రాయగా 10,730 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో 14,291 మంది మొదటి డివిజన్‌లో, 3,904 మంది రెండో డివిజన్‌లో, 2,389 మంది మూడో డివిజన్‌లో ఉత్తీర్ణులయ్యారు. నంద్యాల జిల్లాలో బాలురు, బాలికలు కలిపి 24,496 మంది విద్యార్థులు పరీక్షలు (మిగతా 3లో..)



595 మార్కులు సాధించిన కర్నూలు ఏపిజె అబ్దుల్ కలాం మున్సిపల్ పాఠశాల విద్యార్థిని సాయి లిఖిత

పర్యాటకరంగ అభివృద్ధికి కృషి

- నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివద్ధి కోసం భూములను కేటాయించడం జరిగిందని సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివద్ధి కోసం కేటాయించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అహోబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5 ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీ స్టార్ హెూటల్ ఏర్పాటు చేయడంతో పాటు బండి ఆత్మకూరు మండలం పడమటూరు గ్రామంలో కెసి కెనాల్‌కు పరీవాహక ప్రాంతానికి చెందిన 2 ఎకరాలు కూడా టూరిజంకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178 ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని అందులో పర్యాటకానికి అవసర మైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని ఆదేశించారు. బెలుం గుహలు, మహానంది, అహెూబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహెూబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని, అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్ థియేటర్ తదితర ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక అధికారి జెసికి వివరించారు. సమావేశంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం లక్ష్మీ నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



టూరిజంపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

తనిఖీలు ఎక్కడ..?

- విద్యార్థులు లేకున్నా కళాశాలలుంటాయి
- ముడుపులు తీసుకొని కళాశాలలకు అఫిలియేషన్
- అవినీతికి కేంద్రంగా మారిన సిడిసి విభాగం
- త్వరలోనే కళాశాలల పరిశీలన చేస్తా : ఆర్‌యు విసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని అఫిలియేషన్ పొందిన డిగ్రీ, బిఇడి, ఎంబిఎ ఇతర కళాశాలలో వర్సిటీ ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు. కళాశాలలు పేరుకు మాత్రం ఉంటాయి. కానీ అక్కడ విద్యార్థులకు ఎలాంటి బోధన ఉండదు. వర్సిటీ కింద కళాశాల అఫిలియేషన్ మాత్రం సిడిసి విభాగం అధికారులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని మంజూరు చేస్తున్నారు. వర్సిటీ పరిధిలో ఉన్నత విద్య గాడి తప్పుతున్న పరిస్థితి నెలకొంది. రాయలసీమ వర్సిటీ పరిధిలో దాదాపుగా 89 డిగ్రీ కళాశాలలు ఉండగా అందులో 10600 మంది విద్యార్థులు చదువుతున్నారు. 44 బిఇడి కళాశాలల పరిధిలో దాదాపుగా 3400 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఎంఇడి కోర్సులో దాదాపుగా 200 మంది, ఎంబిఎ కోర్సులో 180 మంది, ప్రయివేటు న్యాయ కళాశాల పరిధిలో 1200 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

రూ లక్షలు తీసుకొని అఫిలియేషన్ గుర్తింపు

వర్సిటీ పరిధిలో డిగ్రీ , బిఇడి ఇతర కళాశాలలకు అఫిలియేషన్ మంజూరుకు దాదాపుగా రూ.లక్షల్లోనే ముడుపులు తీసుకొని అధికారులు మంజూరు చేస్తున్నారు. అసలు కళాశాలలో వసతులు లేకపోయినా రికార్డుల్లో ఉన్న వాటిని చూసి గుడ్డిగా వర్సిటీ సిడిసి విభాగం అధికారులు సంతకాలు చేస్తున్నారు. అసలు కళాశాలలో విద్యార్థులకు బోధించేందుకు అవసరమైన అధ్యాపకులు ఎక్కడ కనిపించరు. కొన్ని బిఇడి కళాశాలలైతే పేరుకు మాత్రమే రికార్డులో ఉంటాయి కానీ ఎక్కడ నిర్వహిస్తున్నారు. కూడా తెలియనటువంటి పరిస్థితి ఉంటది. విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతుల కల్పనతోపాటు కళాశాలల్లో పరిశీలించిన అనంతరం అఫిలియేషన్ గుర్తింపునకు సిడిసి విభాగం ఉన్నత అధికారులు సిఫార్సు చేస్తారు. అలాంటివి ఏమీ లేకుండా నేరుగా కళాశాల యాజమాన్యాలతో సిడిసి విభాగం అధికారులు ముడుపులు తీసుకొని వర్సిటీ కింద అప్లియేషన్‌కు సిఫార్సు చేస్తున్నారు. ఇటీవల కాలంలో సిడిసి డీన్ కళాశాలలకు నేరుగా వెళ్లి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడు



తున్నట్లు కూడా వర్సిటీలో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఉన్న సిడిసి డీన్‌ను మార్పు చేయాలని కూడా విద్యార్థి సంఘాలు గత కొన్ని రోజులుగా వర్సిటీ ఉన్నతాధికారులకు విన్నవించుకుంటున్నారు.

విద్యార్థులకు బోధన అందించాల్సిందే



వర్సిటీ కింద అప్లికేషన్ పొందిన కళాశాలలో తప్పనిసరిగా విద్యార్థులకు బోధన అందించాల్సిందే. ఇప్పటినుండి నేరుగా ప్రతి కళాశాలలో తనిఖీలు నిర్వహించి అక్కడ విద్యార్థులకు అందుతున్న బోధనపై పరిశీలన చేస్తాం. వర్సిటీ అసోసియేషన్ పొందిన కళాశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన బోధన అందించాలి.

- విసి వి.వెంకట బసవరావ్, రాయలసీమ వర్సిటీ.



నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

అకాల వర్షం బాధిత రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమరి : చాగలమర్రి మండలం చిన్న వంగలి, పెద్ద వంగలి గ్రామాలలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. బుధవారం మండలంలోని చిన్న వంగలి, పెద్ద వంగలి ,పెద్ద భోధనం గ్రామాలలో అకాల వర్షానికి నష్టపోయిన బొప్పాయి, అరటి పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో అరటి 232 ఎకరాల్లో, బొప్పాయి 139 ఎకరాల్లో పంటలు వేశారన్నారు. పంట నష్టమైన రైతులకు త్వరలోనే నష్టపరి హారం వచ్చేలాగా చూస్తానన్నారు. సంబంధిత అధికారులతో రెండు రోజుల్లో మీటింగ్ పెట్టుకుని ఆళ్లగడ్డ తాలూకాలో నష్టపోయిన ప్రతి ఒక రైతుకు అమౌంట్ వచ్చేలాగా చూస్తానని హామీ ఇచ్చారు. తాలూకాలో బొప్పాయి సాగు చేస్తున్నారో అక్కడ ట్యూటీ ఫ్రూటీ మిషనరీ పెట్టడానికి ఎవరైనా రైతులు ముందుకు వస్తారో వారికీ ప్రభుత్వం నుంచి మేము సహాయం చేస్తామని, సబ్సిడీ ఇప్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద ఏపీ సివిల్ సప్లైస్ ఆధ్వర్యంలో గురువారం మహీంద్ర జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించనున్నట్లు మార్కెట్ యార్డ్ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 10:30 గంటలకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావాలన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

ప్రజాశక్తి - గోస్పాడు : పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, ఒక్కో రైతు 5 ఎకరాల్లో సాగు చేసుకునే అవకాశం ఉందని, మొక్కల సంరక్షణకు మూడేళ్ల పాటు నిధులు ఇవ్వనుందని ఎంపిడిఒ షేక్ అమానుల్లా తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఎంపిడిఒ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఏటా ఒకే రకం పంటలు సాగు చేస్తూ నష్టాలు చవిచూస్తున్న రైతులను లాభాల బాటలో పయనించేలా చేసేందుకు పండ్ల తోటల సాగు వైపు దృష్టి మరల్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు తోటల సాగుపై అవగాహన కల్పించి, 5 ఎకరాలు కలిగిన సన్న, చిన్న కారు రైతులకు ఉచితంగా మొక్కలు అందజేసి, వాటి సంరక్షణకు మూడేళ్లపాటు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో గంగన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు బుధవారం ఫెర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.సి గంగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో ఉన్న వసతులు, ఫీజుల నియంత్రణ, అడ్మిషన్లు గురించి వివరించారు. 1, 3, 5 సెమిష్టర్‌లో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. అధ్యాపకులు నాగ మస్తానయ్య మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ ప్రణాళిక ఏర్పరచుకొని చదువుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో డా.రాజు, విజయలక్ష్మి, డా.వెంకట సుబ్బయ్య, డా.జయచంద్ర, వెంకటేశ్ కుమార్, హుసేనయ్య మరియు స్వరూప తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న

బేవరేజెస్ హమాలీ కార్మికుల నియామకంలో చేతివాటం

- నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

ఎపి బేవరేజెశ్ కార్పొరేషన్ నంద్యాల గోడౌన్‌లో అదనంగా హమాలీ కార్మికులను పనిలోకి తీసుకోవడంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతివాటం చూపించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం ఆరోపించారు. బుధవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. జెసి ఆధ్వర్యంలో డిఆర్ఒ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, డిఎంహెచ్ఒ, గోడౌన్ జనరల్ మేనేజర్‌లతో కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని బేవరేజెస్‌లో ఖాళీగా ఉన్న 36 మంది హమాలీ కార్మికులను తీసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. నోటిఫికేషన్ విడుదలైన వెంటనే అనేకమంది నిరుద్యోగులు పని కావాలని, ఇప్పటికే పనులు చేస్తూ కోల్పోయిన హమాలీలు కూడా దాదాపు 170 మంది అప్లై చేసుకున్నారని తెలిపారు. అయితే అనూహ్యంగా కేవలం తమ అనుమాయులకు మాత్రమే హమాలీ పని కోసం లక్షల్లో చేతివాటం చూపించి ఎలాంటి ఇంటర్వ్యూ లేకుండా తీసుకోవడం సరైంది కాదన్నారు. ఎక్కడైనా కార్మికులకు పని కల్పించాలంటే అక్కడ పని జరుగుతుందా..? ఏ మేరకు అవకాశం ఉందో కార్మికులతో చర్చించి అవసరమైన మేర చేర్పించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా జీవోలో 60 మందికి ఉంది. కచ్చితంగా 36 మందిని తీసుకోవాల్సిందే అన్నట్లుగా ఒక్కొక్కరి దగ్గర నుంచి మంత్రి తమ అనుయాయులతో చేతివాటం చూపించి పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారన్నారు. ఇంటర్వ్యూల కోసం ఏర్పాటు చేసిన కమిటీలో ఉన్న జిల్లా అధికారులు ఏమాత్రం నోరు మెదపకుండా మంత్రి ఫరూక్ చెప్పారని సంతకం చేయడం కొసమెరుపు అన్నారు. మిగిలిన అప్లై చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇచ్చిన వారికి ఇంటర్వ్యూ లేకుండా డైరెక్ట్‌గా పనిలో చేర్పించుకునేందుకు అవకాశం కల్పించారని, దీనిపైన సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో సిఐటియుగా ఆందోళనలు చేపడుతున్నా మన్నారు. నేడు నంద్యాలలో జరిగే ప్రెస్‌మీట్‌లో అన్ని విషయాలను పూర్తిగా బయట పెడతా మన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, వెన్న బాలవెంకటట్, రాము నాయక్, శివరాం, ఎపి బేవరైజస్ కార్పొరేషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సిఐటియు) మధు తో పాటు మరికొంతమంది యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నాగరాజు

వక్ఫ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి

- ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ముస్లిం మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ కన్వీనర్ బీరువాల భాష ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఆళ్లగడ్డలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు వందలాది మందితో శాంతియుత ర్యాలీ నిర్వహించి ఉప తాసిల్దార్ బ్రహ్మయ్యకి వినతి పత్రం సమర్పించారు. జేఏసీ కన్వీనర్ బీరువాల భాషా , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రుడు, రాష్ట్ర వైకాపా మైనార్టీ ప్రధాన కార్యదర్శి బాబూలాల్, వైసిపి తాలూకా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ తాలూకా ఇంచార్జ్ బరగొడ్ల హుస్సేన్ భాష, ఆవాజ్ కమిటీ తాలూకా కార్యదర్శి ఇస్మాయిల్ బేగ్, మానవ హక్కుల సంఘం నాయకులు, న్యాయవాది గౌస్ తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి, లౌకికత్వానికి, ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించేలా, మైనార్టీల హక్కులకు, ఆస్తులకు నష్టం కలిగించే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించడం సిగ్గుచేటన్నారు. వక్ఫ్ బిల్లు ఉపసంహరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం మతవాద చర్యలను అమలు చేయడం కోసం ఈ చట్ట సవరణ చేసిందన్నారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయని పక్షంలో దశల వారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఉలమాల సంఘం నాయకులు రఫిక్ మౌలానా, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు బజారి మరియాదాస్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో సిరివెళ్ల ఎంపిపి వసీం, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి శంసుల్ హాక్, సిపిఎం నాయకులు శంకర్, రమేష్, సిఐటియు నాయకులు శీను, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆమడాల రమణ, వైకాపా నాయకులు షేక్ ఆజాద్, ముల్లా ఖాదర్ భాష , ముల్లా రఫీ, ఆవాజ్ కమిటీ నాయకులు ఖాద్రి, మసివుల్లా, అల్లా బకష్, రసూల్, గోల్డ్ హాసన్, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు పాల్గొన్నారు.



టూరిస్టులపై ఉగ్ర దాడి హేయమైన చర్య

- రక్షణ కల్పించడంలో కేంద్రం వైఫల్యం : సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జమ్మూ కాశ్మీర్లో పహల్గాం ప్రాంతంలో దేశ, విదేశీ టూరిస్టులపైన ఉగ్రమూకలు అతి కిరాతకంగా కాల్పులు జరిపి 28 మందిని చంపడం హేయమైన చర్య అని, ఈ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాశ్మీర్ అంటేనే ఒక టూరిస్ట్ కేంద్రమని, టూరిజం పైనే ఆ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అటువంటి టూరిజను దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సామాన్య ప్రజలపైన దాడులు జరిపి పైశాచిక ఆనందాన్ని పొందడాన్ని ఖండిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాశ్మీర్ రాష్ట్రానికి స్వయం ప్రతిపత్తి హెూదా తీసివేయడం, లెఫ్టెనెంట్ గవర్నర్ పరిపాలనలో ఆ రాష్ట్రం కొనసాగడం, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ రాష్ట్రాన్ని తమ గుప్పిట్లో ఉంచుకోవడం, కేంద్ర నిఘా వైఫల్యం వల్ల ఈ దారుణం జరిగిందన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదాన్ని అంతమెందిస్తామని ప్రగల్బాలు పలికిన కేంద్ర ప్రభుత్వం నిత్యం ఏదో ఒక రకంగా ఈ దాడులు జరుగుతుంటే అక్కడ ప్రజలకు రక్షణ కల్పించకపోగా ఉగ్రవాదద దాడులను అరికట్టలేక చతిగలపడిందన్నారు. మరణించిన ప్రజలకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, క్షత గాత్రులకు సరైన వైద్యం అందిస్తూ నష్టపరిహారం ప్రకటించాలని, పర్యాటకులకు సరైన భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ రోగులకు ప్రయోజనకరం

- డాక్టర్ రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - నంద్యాల : భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, మైక్రో నాలెడ్జ్ అకాడమీ, మైక్రో ల్యాబ్స్ సహకారంతో మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కర్నూలు వందా జీర్ణకోశ, లివర్ కేంద్ర జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ "జీర్ణకోశ వ్యాధుల నిర్ధారణలో, చికిత్సలో ఎండోస్కోపీ జీర్ణకోశ అల్ట్రా సౌండ్ ప్రయోజనాలు" అన్న అంశంపై మాట్లాడుతూ ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ రోగులకు ఒక వరం లాంటిది అన్నారు.నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, ముక్కు సైనస్ సమస్యలకు ఎండోస్కోపీ శస్త్ర చికిత్సలు అంశంపై ప్రసంగిస్తూ ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించడం, రోగులకు ఎంతో సౌకర్యవంతం గా ఉంటుందని, ఆస్పత్రిలో ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం ఉండదని అన్నారు. ముక్కు ఎండోస్కోపీ ద్వారా మెదడులో కొన్ని రకాల చికిత్సలు చేయడానికి కూడా అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికష్ణ,ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ప్రాంత వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు.

మే 19 నుండి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మే 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు. అపరాధ రుసుం 50 రూపాయలతో మే 1 నుండి 18వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

దళితుల గ్రామ బహిష్కరణ అమానుషం : మాలమహానాడు

ప్రజాశక్తి - బనగానపల్లె : కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం అమానుషమని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి ఖండించారు. బుధవారం పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంత జరుగుతున్నా దళిత హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి దళితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి.మద్దిలేటి, రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, మండల నాయకులు కే శివుడు పాల్గొన్నారు.

భళా బాలిక..

మొదటి పేజీ తరువాయి.. రాయగా అందులో 20,051 మంది విద్యార్థులు పాసై 81.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 12,702 మంది పరీక్షలకు హాజరు కాగా 10,097మంది పాసై 79.49 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 11,794 మంది పరీక్షలకు హాజరు కాగా వారిలో 9,954 మంది పాసై 84.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాయలసీమలోని 8 జిల్లాలతో పోల్చితే నంద్యాల జిల్లా పరీక్షా ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచింది. గత ఏడాది ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది 4 శాతం ఉత్తీర్ణత తగ్గింది. గత సంవత్సరం 85.62 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 81.85 శాతంతో సరిపెట్టుకుంది.

కర్నూలు జిల్లాలో ఏడుగురికి 597

కర్నూలు జిల్లాలో అత్యధికంగా ఏడుగురికి 597 మార్కులు వచ్చాయి. ఎమ్మిగనూరు నారాయణ పాఠశాలకు చెందిన షేక్ మహమ్మద్ సుహైల్ సిద్ధిఖీ, కర్నూలు ఎల్కూరి బంగ్లా నారాయణ పాఠశాలకు చెందిన సేగు వెంకట కీర్తన, విఆర్ కాలనీ కేశవరెడ్డి పాఠశాల విద్యార్థిని పాలబండ తన్మయి గాయత్రి, శ్రీనగర్ కాలనీ శ్రీచైతన్య విద్యార్థిని పగిడాల గీతిక, ఆదోని రూల్స్ గ్లోబల్ పాఠశాల విద్యార్థిని దేవనకొండ సలీమ, ఆదోని అక్షర శ్రీ విద్యార్థిని కుడ్లూర్ గౌతమి నంద, ఆదోని బాష్యం విద్యార్థిని వగరూరు హరిణి 597 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో షేక్ హర్షయ బి క్యాంప్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 586 మార్కులు తెచ్చుకుంది. జిల్లా పరిషత్ యాజమాన్యంలో జడ్పీ హైస్కూల్ వీవర్స్ కాలనీ కర్నూల్ పాఠశాలకు చెందిన ఎం.ప్రేమ్ గణేష్ 588 మార్కులు తెచ్చుకున్నారు. ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి లిఖిత 595 మార్కులు తెచ్చుకుంది. గత నాలుగేళ్లలో తొలి ఏడాది 52, 58, 62 శాతం రాగా ఈ ఏడాది 66.01 శాతం మంది పాసయ్యారు.

నంద్యాల జిల్లాలో అత్యధికంగా 599

నంద్యాలలోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థిని ఎస్.ఇస్రత్ 599 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది. గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వైవిఎస్ఎస్ నర్సిరెడ్డి 597 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.

నంద్యాలలో కేటగిరీగా ఫలితాలు

పాఠశాల	ఉత్తీర్ణత శాతం
ఎయిడెడ్	67.36
బిసి వెల్ఫేర్	94.84
ప్రభుత్వ	60.71
ఆశ్రమ	77.53
కెజిబివి	86.97
మున్సిపల్	63.77
మోడల్	95.14
సోషల్ వెల్ఫేర్	94.78
ట్రైబల్ వెల్ఫేర్	82.85
జడ్పి	71.54

కర్నూలులో కేటగిరీగా ఫలితాలు

పాఠశాల	ఉత్తీర్ణత శాతం
ఎయిడెడ్	54.55
బిసి వెల్ఫేర్	97.36
ప్రభుత్వ	51.32
ఆశ్రమ	77.38
కెజిబివి	79.47
మున్సిపల్	52.77
మోడల్	70.08
సోషల్ వెల్ఫేర్	88.95
ట్రైబల్ వెల్ఫేర్	65.93
జడ్పి	49.45

24 నుండి సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు



సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు ఈనెల 24 నుండి 30 వరకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ శామ్యూల్ పాల్ వెల్లడించారు. రు.50 ఆలస్య రుసుముతో పరీక్షకు ఒకరోజు ముందు వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు 3 సబ్జెక్టుల వరకు రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులకు రు.125 చెల్లించాలని, అలాగే రీకౌంటింగ్ కోసం ప్రతి సబ్జెక్టుకు రూ.500, రీ వెరిఫికేషన్ కోసం రూ.వెయ్యితో ఆయా పాఠశాలల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

- కర్నూలు డిఈఓ శామ్యూల్ పాల్.

అనుకున్న స్థాయిలో ఫలితాలు రాలేదు



జిల్లాలో అనుకున్న ఫలితాలు రాలేదని, భవిష్యత్ లో ఉత్తీర్ణత శాతాన్ని మరింతగా పెంచేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో టాప్ టెన్‌లో ఉంటామని అనుకున్నామని, అయితే 17వ స్థానంలో జిల్లా నిలబడిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామని, ఎలాంటి మాస్ కాపీయింగ్ లేకుండా నిర్వహించడం వల్లనే గట్టి ఫలితాలు వచ్చాయన్నారు. పదో తరగతిలో పాస్ అయిన విద్యార్థులందరికీ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు డీఈఓ అభినందనలు తెలిపారు.

- పి.జనార్ధన్ రెడ్డి, నంద్యాల డిఈఓ.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి నంద్యాల అర్బన్

ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తాను మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కచ్చితంగా సహకరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు, కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్, బాలాజీ కాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షుడు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సేగు శ్రీనివాసులు, రిటైల్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి గేలివి శేఖర్, యోగా గురూజీ కండే ఆనంద్, టిడిపి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల నరమేధం దుర్మార్గం : కాంగ్రెస్



మాట్లాడుతున్న జె. లక్ష్మి నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరి కొంతమంది గాయపడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కొలకోవాలని ఆకాంక్షించారు. మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకొక్కరికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనకు నైతిక భాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పహల్గామ్ ఉగ్రదాడి అత్యంత హేయం : అల్ మదద్ ఫౌండేషన్

నంద్యాల అర్బన్ : జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గం ప్రాంతంలో పర్యాటకులను బలిగొన్న ఉగ్ర మూకల దాడి అత్యంత హేయమైన చర్య అని ఆల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం పేర్కొన్నారు. చిరు వ్యాపారం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సాంస్కృతిక విభాగపు జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, చాబోలు ఆరిఫ్, నబి రసూల్, మౌలాలి, మహబూబ్, స్వేచ్ఛ ఐక్యత పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ బెన్ హిన్ పుటికెలా, సభ్యులు నాగేశ్వర్ రావు, ఆల్ మాదద్ కంప్యూటర్ సెంటర్ ఫాకల్టీ అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు. **ఆళ్ళగడ్డ:** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్, బైసరన్‌లో ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు కుటుంబాలకు జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో సంతాపాన్ని ప్రకటించారు. ఆళ్ళగడ్డ జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన జెండా అవనతం చేశారు. నాలుగు రోడ్ల సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. మైలేరి మల్లయ్య మాట్లాడారు. జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల:** కాశ్మీర్ పహల్గాంలో భద్రత వైఫల్యాలకు కేంద్రమే బాధ్యత వహించాలని ముస్లిం జెఏసి నాయకులు పేర్కొన్నారు. స్థానిక క్రాంతి రేఖ గ్రథాలయంలో జేఏసి కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్, అబులైస్ కో కన్వీనర్ సద్దాం, ఎజాజ్ హుసేన్, అయ్యూబ్,షక్యావలి, మహబూబ్ బాషా తదితరులు మాట్లాడారు.



ఆళ్లగడ్డ : కొవ్వొత్తులతో నిరసన

'పది'లో ప్రభుత్వ విద్యార్థుల హవా

ప్రజాశక్తి - బనగానపల్లె

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ మీద ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు 78 మంది పరీక్షలు రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రామలక్ష్మి బుధవారం తెలిపారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల కేజీబీవీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయబేరి మోగించారు. ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ మాట్లాడుతూ 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది పాస్ అయ్యారన్నారు. ఆదర్శ పాఠశాలలో 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ కే సంజీవరెడ్డి తెలిపారు. **గోస్పాడు :** గోస్పాడు మండల వ్యాప్తంగా 395 కు గాను 337 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అబ్దుల్ కరీం తెలిపారు. గోస్పాడు మోడల్ స్కూల్ నుంచి 582 మార్కులతో వెంకట సుధా గాయత్రి మండల టాపర్‌గా నిలిచిందన్నారు. **శిరివెళ్ల :** మండల పరిధిలోని గుంపురమానుదిన్నె పడమటి ఉమాప్రణీత రెడ్డి 578 మార్కులతో స్టేట్ ర్యాంకర్‌గా నిలిచారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా వసతి నిలయం విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యా వసతి గృహం స్పెషలాఫీసర్ జ్యోతి, టీచర్లు విద్యార్థులను అభినందించారు. యాస్మిన్ 559 మార్కులు సాధించినట్లు తెలిపారు. **సంజామల :** మండలంలోని నొస్సం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గురువైష్ణవి 584, రబియా సుల్తానాకు 584 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. **రుద్రవరం :** పది పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులదే పైచేయి నిలిచింది. ఎల్లా వత్తుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నాగేంద్ర 592 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. కమతం ఈశ్వర్ 585 మార్కులు సాధించారు. **కోవెలకుంట్ల :** పదవ తరగతి ఫలితాలలో మండల టాపరుగా సెయింట్ జోసెఫ్ స్కూల్ హరిత 591 మార్కులతో నిలిచినట్లు పాఠశాల హెడ్మాస్టర్ తెలిపారు. అలాగే కోవెలకుంట్లలో గవర్నమెంట్ హైస్కూల్లో 108 మంది పరీక్ష రాయగా 77 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 111 మందికి గాను 84 మంది ఉత్తీర్ణత సాధించారు. గాయత్రి స్కూల్ ఏడు మందికి గాను ఐదుగురు పాసయ్యారు. ఎస్టీ మేరీ స్కూల్లో 20 మందికి 20 మంది పాసయ్యారు. ఆదర్శ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. **చాగలమర్రి :** మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారిని అనురాధ తెలిపారు. ప్రైవేటు పాఠశాలలలో 205 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరుకాగా వీరిలో 197 మంది ఉత్తీర్ణత సాధించారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ మండలంలో 85.83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శోభ వివేకావతి తెలిపారు. మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుందర కవిత విలేకరులతో మాట్లాడుతూ 35 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.







బనగానపల్లె : అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



ఆళ్లగడ్డ : విద్యార్థినిలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మేటీలకు లాగిన్ ఇవ్వాలి : వ్యకాస


కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు ఆన్‌లైన్‌లో మస్టర్ వేసే లాగిన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రమే ఇస్తే అన్ని గ్రూపులకు మస్టర్ వేయటం ఆలస్యం అవుతుందని ఉపాధి మేట్లకు మ్యాపింగ్ చేసి లాగిన్ ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నగుమ్మడాపురం గ్రామంలో బుధవారం ఉపాధి పనుల వద్దకు వెళ్లి ఆయన కూలీలతో మాట్లాడారు. చిన్నగుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, సింగరాజుపల్లి, మూడు గ్రామాలు కలిసి ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ని తాత్కాలికంగా తొలగించారని, ఈ గ్రామ పంచాయతీలో కొంత మంది మేట్లకు మాత్రమే మ్యాపింగ్ చేసే ఆన్‌లైన్ మస్టర్ వేయడానికి లాగిన్ ఇచ్చారన్నారు. చిన్న గుమ్మడాపురం గ్రామానికి చెందిన మేటీ చిన్న స్వాములుకు మాత్రమే ఎందుకు లాగిన్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆ గ్రామంలో పని చేస్తున్న కూలీలకు ఆన్‌లైన్ మస్టర్ వేయడానికి సింగరాజు పల్లి నుండి రావడానికి ఆలస్యం అవుతుందన్నారు. రెండోసారి ఫోటోకి మధ్యాహ్నం సమయం పడుతుందని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు నీడ కోసం టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్లు అందుబాటులో లేవన్నారు. ఉపాధి కూలీలకు వడదెబ్బ తగిలితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. 11 గంటల్లోపై ఉపాధి పనులు ముగించాలని జిల్లా అధికారులు చెబుతున్నా.. మేటీలకు మస్టర్ లాగిన్ ఇవ్వకపోవడంతో మధ్యాహ్నం వరకు పని చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చేసిన పనులకు వారం వారం సక్రమంగా వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తున్నా అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉపాధి మేట్లందరికి మ్యాపింగ్ చేసి లాగిన్‌లిచ్చి 11 గంటల్లోపే ఉపాధి పనులు ముగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్ఞాన సూర్యుడు, చిన్న స్వామి, సాంసోన్, లలితమ్మ, ఎర్రన్న, రోజమ్మ, దైవ జ్ఞానం, సుజాత, మునేంద్ర పాల్గొన్నారు.

చేతి పంపుకు మరమ్మతులు చేయించాలి : సిపిఎం



ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ పట్టణంలోని 19వ వార్డు గరీబ్ నగర్‌లో చేతిపంపుకు మరమ్మతులు చేయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, శాఖ కార్యదర్శి సురేంద్రలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని గరీబ్ నగర్‌లో బోరింగ్ చెడిపోయి రెండేళ్లు అవుతుందన్నారు. మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా చెవిటివాని ముందు శంఖం ఊదినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు కులాయిలకు 365 రోజులు నీరు అందించాల్సి ఉండగా 133 రోజులే అందిస్తున్నారన్నారు. ఇందులోనూ ట్రాన్స్‌ఫారం కాలిపోయిందని, మోటార్ కాలిపోయిందని, పైప్‌లైన్లు పగిలి పోయిందనే పేరుతో 30-40 రోజులు అయినా.. నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కాలనీ ప్రజలు రూ. 6లకు రెండు బిందెల చొప్పున కొనుక్కోవాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గరీబ్ నగర్‌తో పాటు పట్టణంలోని అన్ని ఏరియాల్లో చెడిపోయిన చేతి పంపులకు మరమ్మతులు చేయించి ప్రజలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కాలనీ వాసులను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డి రామ్ నాయక్, వీరన్న, పి భాస్కర్, నాయకులు ఏ కిరణ్, నబి, శ్యాలు, మహిళా సంఘం నాయకురాలు ఎ. సువర్ణ, శారదతోపాటు కాలనీ ప్రజలు లక్ష్మీదేవి, అమినాబీ, సువర్ణ, సులోచన, మాలంబీ, చంద్రకళ, గౌస్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగస్వామి మృతి పార్టీకి తీరని లోటు : సిపిఎం

ప్రజాశక్తి - పాములపాడు



మండల పరిధిలోని ఎర్ర గూడూరు గ్రామానికి చెందిన నాగస్వామి మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఎం మండల కార్యదర్శి డి. సోమన్న తెలిపారు. నాగస్వామి మంగళవారం ఉపాధి హామీ పథకానికి వెళ్లి హఠాత్తుగా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన భౌతికయానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. ఉపాధి పనుల దగ్గర మౌలిక వసతులు మంచినీళ్లు, మజ్జిగ, టెంటు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయలేకపోవడంతో అధిక మరణాలు జరుగుతున్నాయన్నారు. నాగస్వామి గ్రామంలో చురుకైన కార్యకర్తగా పని చేశారని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తారని కొనియాడారు. పాములపాడు మండలంలో 41 డిగ్రీల ఎండ ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అక్కడ వసతులు కల్పించి ఉంటే నాగస్వామి మరణించేవాడు కాదన్నారు. ఇప్పటికైనా ఉపాధి పనుల దగ్గర టెంటు వేసి కూలీలకు తాగునీళ్లు, మజ్జిగ, మెడిల్ కిట్టు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నివాళ్లర్పించిన వారిలో టి. వెంకటేశ్వరావు, మాల మహానాడు నాయకులు అబ్రహాము, పుల్లయ్య ఉన్నారు.

భైరవాణి చెరువును కాపాడండి

ప్రజాశక్తి - మహానంది



చెరువును కాపాడాలని నిరసన చేస్తున్న రైతులు, రైతు సంఘాల నాయకులు

మహానంది మండలం గోపవరం గ్రామంలోని భైరవాణి చెరువులో రైల్వే కాంట్రాక్టర్‌కు ఇచ్చిన మట్టి తవ్వకాలను రద్దుచేసి చెరువును కాపాడాలని రైతు సంఘం నాయకులు, మండల రైతులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ.. గుంటూరు నుంచి గుంతకల్లు రైల్వే డబ్లింగ్ పనుల్లో భాగంగా ఆర్ఎస్ గాజులపల్లె రైల్వేస్టేషన్, నంద్యాల వద్ద పనులకు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి దాదాపు 40 ఎకరాల మట్టిని తరలించేందుకు ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు. గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా, గ్రామ సభ నిర్వహించకుండా, రైల్వే కాంట్రాక్టర్‌కి అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అధికారులు ఒక వ్యక్తికి సేవ చేస్తున్నారా, సమాజ సేవ చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇటీవల లోకాయుక్తలో ఫిర్యాదు చేసినా ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. చెరువులో మట్టి ఒక్క రూపాయికి ఒక లోడ్ అనుమతి ఇవ్వడం విమర్శలకు దారితీస్తుందన్నారు. భైరవాణి చెరువులోని పోషక విలువలు కలిగిన ఒండ్రు మట్టిని పొలాలకు వాడుకోవడంతో పంటలు బాగా పండితే రైతులు బాగుపడతారని తెలిపారు. చెరువులో నీరు నిండుకుండలా ఉందని, ఆ నీటిని బయటికి తోలి రైల్వే కాంట్రాక్టర్ మట్టిని తొలేందుకు ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. రైల్వే కాంట్రాక్టర్‌కు పర్మిషన్ ఇవ్వడంతో గ్రామంలో పశువులకు తాగడానికి నీరు ఉండదని, బోరు బావుల్లో ఉండే నీరు అడుగంటిపోతుందన్నారు. అరటి తోట రైతుల బోర్లకు, బోరింగ్‌లకు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. మట్టి తరలింపు కోసం రైల్వే అధికారులు చెరువులో ఉన్న నీటిని బయటికి తరలిస్తే రైతుల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. భైరవాణి చెరువును నమ్ముకుని చుట్టు పక్కల సుమారు 6 గ్రామాలకు రైతులు పంటలు పండిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించకపోతే రైతు సంఘం తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపవరం గ్రామ రైతు సంఘం నాయకుడు, వైసిపి నాయకుడు పుల్లయ్య యాదవ్, అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ సుధాకర్, రైతు సంఘం నాయకులు ముల్లా జమాల్ బాషా, న్యాయమూర్తి పోల్ రాజు యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల టాపర్ మోడల్ స్కూల్






అత్యధిక మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - పాములపాడు : పదో తరగతి ఫలితాల్లో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్లు నిలిచారు. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన పి. మల్లన్న 593/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అలాగే 100శాతం ఉత్తీర్ణత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగ రవీంద్ర పేర్కొన్నారు. జె. యశస్విని 591/600, జి. హైమావతి 589/600, ఎం. పూజిత 588/600, పి. ముర్తుజావలి 573/600, ఎం. శ్రావణి 571/600, సైపుద్దీన్ 561/600, పి. భవాని 560/600 మార్కులు సాధించారని తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. మంచి ఫలితాలు రావడానికి కష్టపడిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే టాపర్లు



ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండలంలో 2025-26 విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా విజయకేతనం ఎగరవేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న సుమంత్ 591 మార్కులతో మండల టాపర్‌గా ప్రథమ స్థానాన్ని సాధించాడు. ద్వితీయ స్థానంలో ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న శృతి 584 మార్కులు, తృతీయ స్థానంలో ఈర్నపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న కావేరి 580 మార్కుల సాధించినట్లు ఎంఇఒలు యశోద, మోహన్ రెడ్డిలు బుధవారం పేర్కొన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్లుగా నిలవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జె రెడ్డి సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల ఇన్‌ఛార్జీ నందిపాడు నరసింహారెడ్డి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత హోదాలో ఉండాలని ఆకాంక్షించారు. ఏపీ డిసిపిఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

'పది' ఫలితాల్లో ప్రయివేటు స్కూళ్ల హవా

ప్రజాశక్తి - ఆత్మకూర్ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రయివేటు పాఠశాలలు హవా చాటాయి. ప్రభుత్వ పాఠశాల నుండి 261 బాలురు, 320 మంది బాలికలు మొత్తం 581 మంది పరీక్షలకు హాజరు అయ్యారు. ఇందులో 129 మంది బాలురు, 226 మంది బాలికలు మొత్తం 355 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు ఎస్. అర్షియ 563 మార్కులు, రెండో స్థానంలో బి దీపిక యాదవ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని 560 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 49 శాతం బాలురు, 70శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ప్రయివేటు పాఠశాలల్లో 298 మంది బాలురు, 269 మంది బాలికలు మొత్తం 584 మంది పరీక్షలకు హాజరు కాగా ఇందులో 276 మంది బాలురు, 269 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. గౌతమ్ హైస్కూల్‌కి చెందిన ఎస్. తనుశ్రీ 595 మార్కులు, దీపాల హైస్కూల్‌కు చెందిన ఎస్. అప్సాన 592 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ పాఠశాలల్లో బాలురు 92 శాతం మంది ఉత్తీర్ణులు కాగా బాలికలు 94 శాతం మంది ఉత్తీర్ణులు అయినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

నలంద హైస్కూల్లో 100శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని నలంద హైస్కూల్లో పదో తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎంవి చలపతి బుధవారం తెలిపారు. తమ కళాశాల నుండి 20 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యారని 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పి. బషీరున్ 557 మార్కులు, గౌతమి 537 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు. తమ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణతను సాధించడంతో విద్యార్థినుల తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర విద్యా బోధనతో ఈ విజయాన్ని సాధించామన్నారు.

'మేడే'ను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - వెలుగోడు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఆటో కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం, సిఐటియు మండల అధ్యక్షులు నాగమోహన్ కార్మిక వర్గాన్ని కోరారు. వెలుగోడు బస్టాండ్‌లోని ఆటో కార్మికుల స్టాండ్ దగ్గర కార్మికులతో వారు బుధవారం సమావేశమై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. మేడే స్ఫూర్తితో లేబర్ కోట్ల రద్దుకు పోరాటం చేయాలన్నారు. లేబర్ కోడ్లు అమల్లోకొస్తే సమ్మె చేసే హక్కు, యూనియన్లు పెట్టుకునే హక్కు కోల్పోతామన్నారు. సమావేశంలో ఆటో వర్కర్ శీను, నాయకులు సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, బాలు, శేఖర్, కిషోర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను పెంచాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - మిడుతూరు

ఉపాధి హామీ పథకంలో కూలీలను పెంచాలని, అలాగే రైతులకు పంట పొలాలలో పండ్ల తోటలను పెంచే విధానాన్ని ప్రోత్సహించాలని ఎంపిడిఒ దశరథ రామయ్య పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన బుధవారం సమావేశమై మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిడుతూరు మండలంలో 150 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి అనుమతి వచ్చిందన్నారు. పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులు మీ సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను గాని టెక్నికల్ అసిస్టెంట్‌ను గాని సంప్రదించి మీ పంట పొలాల్లో పండ్ల తోటలు సాగు చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో ఫారం ఫాండ్ నిర్మించాలన్నారు. ప్రతి గ్రామంలో ఒకటి చొప్పున పశువుల నీటితొట్లు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్క ఉపాధి కూలీకి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన మొదలగు ఇన్సూరెన్స్ పథకాల్లో చేర్పించే బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందని ఎంపిడిఒ ఆదేశించారు.

జిల్లా టాపర్‌గా 'శ్రీలక్ష్మి' విద్యార్థిని ఇస్రత్



విద్యార్థినీని అభినందిస్తున్న కరస్పాండెంట్ లక్ష్మీరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి పరీక్షా ఫలితాలలో నంద్యాల పట్టణానికి చెందిన శ్రీలక్ష్మి విద్యార్థిని ఇస్రత్ 599 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. శ్రీలక్ష్మి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల చైర్మన్ లక్ష్మి రెడ్డి తెలిపారు. విద్యార్థిని ఇస్రత్ 599 మార్కులు సాధించగా, 35 మందికి 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. అనంతరం జిల్లా టాపర్‌గా నిలిచిన ఇస్రత్‌ను పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి రెడ్డి, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, హెచ్ఎం శ్రీలక్ష్మిలు అభినందించారు. విద్యార్థిని ఇస్రత్ మాట్లాడుతూ జిల్లా టాపర్‌గా నిలవడానికి పాఠశాలలోని ఉపాధ్యాయుల కృషి, ప్రాథమిక స్థాయిలోనే బేసిక్ నాలెడ్జిని నేర్పడం, నిత్యం స్టడీ అవర్స్, ప్రోత్సాహం వలననే సాధించానని, పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి రెడ్డి ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ తీసుకుని, నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి మెడిసిన్ చేయాలన్నది లక్ష్యమన్నారు. తన కూతురు 599 మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు మహమ్మద్ రఫీ, ఫిర్దోస్ బానులు హర్షం వ్యక్తం చేశారు.

బాల అకాడమీలో వంద శాతం ఉత్తీర్ణత



విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల

పదో తరగతి ఫలితాల్లో బాల అకాడమీ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత అత్యధిక మార్కులతో, సరికొత్త రికార్డులు సృష్టించారు. షేక్. అఫియా 592, బి.మధు నాని 588, 550కి పైగా25 మంది విద్యార్థులు, 500 పైగా 45 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. తెలుగులో 8 మంది, సోషల్‌లో 4, గణితంలో 3, సైన్స్‌లో ఒక విద్యార్థి 100, 99 మార్కులు హిందీలో 4, ఇంగ్లీష్‌లో ఒకరు సాధించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలతలు అభినందించారు. వారు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పాఠశాల అవలంభించిన విద్యా ప్రణాళిక, ప్రతి విద్యార్థి పై చూపించిన ప్రత్యేక శ్రద్ధ, ఎక్కువ మొత్తంలో పరీక్షలను నిర్వహించి వారిలో ధైర్యాన్ని నింపడం, ఇవన్నీ కూడా అత్యధిక మార్కులు సాధించడానికి కారణమయ్యాయని అన్నారు. విద్యార్థులకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.

'పది' ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థి అచ్చుకట్ల మహమ్మద్ ఆదిల్ 596 మార్కులు సాధించాడు. కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి మహ్మద్ ఆదిల్ ను అభినందించారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు మంచి మార్కులు సాధించారన్నారు. కాగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ భాష మహమ్మద్ ఆదిల్ కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వశాంతి హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

విజయవాణి 'విజయకేతనం'



ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని విజయవాణి హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని కళాశాల యాజమాన్యం సి. రామ సుబ్బారెడ్డి, కె.వి రామిరెడ్డి, సి. శేఖర్‌రెడ్డిలు బుధవారం తెలిపారు. వారు మాట్లాడుతూ... విజయవాణి హైస్కూల్ విద్యార్థులు ఆరంభం నుండి ప్రతి ఏడాది పదిలో అద్భుతాల ప్రభంజనం సృష్టిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. 2024-25లో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జి. జయంత్ 596/600, డి. రశ్మిత 591/600, ఎస్. అప్సినా 590, ఎస్. షాహిద్ ఆఫ్రిద్ 586, ఎస్. అబ్దుల్ రహిమాన్ 585, ఎన్. రాధిక 585, డి. శంఘణ 585, సి. మధు కుమార్ 583, టి. కీర్తన 582, టి. చైతన్య కుమార్ 581, పి. నేహా 580, బి. వెంకటేష్ 580, ఎ. శ్రీజ 577 మార్కులు సాధించారని తెలిపారు. 590కి పైగా మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. 580కి పైగా సాధించిన వారు 13 మంది, 550కి పైగా మార్కులు సాధించిన వారు 52 మంది, 500లకు పైగా మార్కులు సాధించిన వారు 85 మంది విద్యార్థులు ఉండడం అభినందనీయమన్నారు. విజయానికి కారకులైన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.

మండల టాపర్‌గా అంబికాశ్రీ

ప్రజాశక్తి - చాగలమర్రి





పది ఫలితాల్లో స్థానిక చైతన్య భారతి ఉన్నత పాఠశాల విద్యార్థిని అంబికాశ్రీ 584 మార్కులు సాధించి చాగలమర్రి మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయత్రి 581, మద్దూరు ఉన్నత పాఠశాల షాహీనా 581 మార్కులు సాధించి మండలం ప్రథమ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 531 మందికి 361 మంది ఉత్తీర్ణత కాగా, ప్రయివేట్ పాఠశాలలో 205మందికి గాను 197 మంది ఉత్తీర్ణులై 96శాతం సాధించారు. కస్తూరిబాలో 40 మందికి 36 మంది, బాలుర ఉన్నత పాఠశాలలో 196 మందికి 140 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 108 మందికి 65 మంది, పెద్దబోధనం ఉన్నత పాఠశాలలో 39 మందికి 15 మంది, చింతలచెరువు ఉన్నత పాఠశాలలో 25 మందికి 17 మంది, చిన్నవంగలి ఉన్నత పాఠశాలలో 73 మందికి 49 మంది, మద్దూరు ఉన్నత పాఠశాలలో 17 మందికి 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ముత్యాలపాడు బర్డ్స్ ఉన్నత పాఠశాలలో 34 మందికి 33 మంది, చాగలమర్రిలోని చైతన్యభారతి పాఠశాలలో 48 మందికి 46 మంది, సెయింట్స్‌ఆన్స్ పాఠశాలలో42 మందికి 39 మంది, రాఘవేంద్ర పాఠశాలలో 59 మందికి 58 మంది, ఆజీం బ్రిలియంట్ పాఠశాలలో 19 మందికి 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

'కేశవ రెడ్డి' విద్యార్థుల విజయ విహారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదవ తరగతి ఫలితాలలో కేశవ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరచి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించారు. ఈ విద్యాసంస్థలకు చెందిన తన్మయి గాయిత్రి 597 మార్కులు సాధించింది. నంద్యాల బాలాజీ కాంప్లెక్సు పాఠశాలకు చెందిన వర్షిత బాయి 596, కాత్యాయిని 595, వశికా అహ్మదీ 595, రామ్ చరణ్ 594, తేజస్విని యాదవ్ 594, వరుణ్ 594, ఆదిత్య 593, మణి శ్రీ 593, అద్నాన్ అమీన్ 592, జయశ్రీ 592, కోమల్ శ్రీ 592, మధు నిఖిల్ 592, గుణవర్ధిని 590 మార్కులు సాధించారు. ప్రతి 5మంది విద్యార్థులలో ముగ్గురు 500లకు పైగా మార్కులు సాధించడం కేశవరెడ్డి విద్యా సంస్థల ప్రమాణాల నాణ్యతకు అద్దం పడుతుందని విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ యన్.కేశవరెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం పదవ తరగతి ఫలితాలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థిని విజేతగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు, వారి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్నీ అంశాలలోనూ శిక్షణ నివ్వడం, కేవలం ఐఐటి, మెడిసిన్ వంటి వాటికి మాత్రమే కాక అనేక ఇతర ప్రొఫెషన్లకు అవసరమైన విధంగా కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇందువల్లనే తమ పూర్వ విద్యార్థులు కేవలం డాక్టర్లుగా, ఇంజనీర్లుగానే గాక ఐఏఎస్, ఐపిఎస్, న్యాయమూర్తులుగా, మరెన్నో ఇతర గౌరవప్రదమైన హోదాలలో రాణిస్తున్నారని అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అందుకు తోడ్పడిన అధ్యాపకులను అభినందించారు.

మండల టాపర్స్‌గా మదర్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు

- వంద శాతం సాధించిన సెంట్ మేరీస్ హైస్కూల్






ప్రజాశక్తి - అవుకు : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్లుగా మదర్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు మామిళ్ళ సాయి రిషిత, గొల్ల యోగేంద్ర యాదవ్‌లు 591 మార్కులతో నిలిచారు. 100 శాతం ఉత్తీర్ణతతో సెంట్ మేరీస్ హైస్కూల్ నిలిచింది. మోడల్ స్కూల్‌కు చెందిన రాకేష్ 583, పి.జీవన్ 580 మార్కులతో రెండు, మూడవ స్థానాల్లో నిలిచారు. ఉత్తీర్ణతలో అవుకు బాలికల గవర్నమెంట్ హైస్కూల్ 81 శాతం ఉత్తీర్ణత సాధించగా, అత్యల్ప ఉత్తీర్ణత ఉప్పలపాడు ప్రాథమిక హైస్కూల్ 36 శాతంతో నిలిచాయి. అవుకు మండలంలో 568 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 413 మంది ఉత్తీర్ణత సాధించారని, 73 శాతం విజయం సాధించినట్లు ఎంఇఒ శ్రీధర్ రావు తెలిపారు.

'లిటిల్ ఫ్లవర్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : టెన్త్ ఫలితాలలో కొలిమిగుండ్లలోని లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ప్రతిభ చాటారని విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంగయ్య తెలిపారు. ప్రిన్సిపల్ విమల ఆధ్వర్యంలో బుధవారం స్కూల్ ఆవరణలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడారు. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 500కు పైన 32 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లితండ్రులను ప్రత్యేకంగాఅభినందించారు.

'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏజిఎం సురేష్, అర్ఐ. కోటయ్య చౌదరిలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏజిఎం సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 597 మార్కులు ఒకరు, 596 మార్కులు ఒకరు, 595 మార్కులు ఒకరు, 594 మార్కులు ముగ్గురు, 593 మార్కులు ఏడుగురు, 592 మార్కులు ఎనిమిది మంది, 591 మార్కులు ఇద్దరు అత్యధిక మార్కులు సాధించారన్నారు. 590 పైన 35 మంది, 580 పైన 91 మంది, 575 పైన 131 మంది, 550 పైన 296 మంది, 500పైన 527 మంది సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కృషి చేసిన ప్రిన్సిపల్‌లకు, కోఆర్డినేటర్స్, డీన్స్, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

'మాస్టర్ పబ్లిక్'లో వంద శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఫలితాలను సాధించినట్లు కరస్పాండెంట్ హలీమా బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఎస్.పజిల్ 560 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడన్నారు. ఎస్ జుబేర్ 551, హెచ్ ప్రణవ్ 518, శశికాంత్ 514, మనిషా 511, కార్తిక 509, ధర్మ తేజ 503 మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థి 400 పైగా మార్కులు సాధించారన్నారు. విద్యార్థులందరికీ అభినందనలు, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌గా 'గుడ్ షఫర్డ్' విద్యార్థులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : పదో తరగతి పరీక్ష ఫలితాలలో నంద్యాల గుడ్ షెఫర్డ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టాపర్స్‌గా నిలిచారు. బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో కే. పుస్పిత, దిక్షిత రెడ్డి, సాయి సహస్ర, వెంకట సాయి సంతోష్‌లు 596 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌గా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. వీరితోపాటు రోహన్, శ్రీ చైతన్య, జె.వేద నిహారికలకు 595 మార్కులు, డి.భావన, ఎస్ భవ్యశ్రీ ఏ. లీలా కృష్ణ, కే.మైత్రి, బి. నీరజలు 594 మార్కులు సాధించారన్నారు. పాఠశాల నుండి100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 590 పైగా 49 మంది, 580 పైన 147 మంది, 540 పైన 332 మంది, 500 నుండి 539 మార్కులు 34 మంది విద్యార్థులు, 449 నుండి 469 మార్కులు 10 మంది విద్యార్థులు సాధించినట్లు వెల్లడించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను కరస్పాండెంట్ అభినందించారు.

'పది' ఫలితాల్లో మండల టాపర్‌గా సుహానా





ప్రజాశక్తి - ప్యాపిలి : ప్యాపిలి జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ సుహానా పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒ వెంకటేష్ నాయకులు బుధవారం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఎంత అభివృద్ధి చెందిందో ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. అలాగే జలదుర్గం గ్రామానికి చెందిన జగదీష్‌కు 575, పి.ఆర్‌పల్లె గ్రామానికి చెందిన లహరికి 570, ప్యాపిలి జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలకు చెందిన ఎస్. అయేషాకి 569, భారతికి 566 మార్కులు వచ్చినట్లు తెలిపారు. మండలంలో ఉన్న 13 ప్రభుత్వ పాఠశాలలో 75శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు.

గౌతమ్ హైస్కూల్ విద్యార్థినికి స్టేట్ ర్యాంక్

ప్రజాశక్తి - ఆత్మకూరు : పట్టణంలోని గౌతమ్ హైస్కూల్ విద్యార్థిని పదో తరగతి ఫలితాల్లో 595/600 మార్కులు సాధించి తాలూకా మొదటి స్థానంలో నిలవడమే గాక రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిన ఘనత దక్కిందని పాఠశాల కరెస్పాండెంట్ గోపిశెట్టి వసుందర, డైరెక్టర్ గోపిశెట్టి సాయి ప్రణీత్‌లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాల్లో తనుశ్రీ అనే విద్యార్థిని 595/600 మార్కులు సాధించి తాలూకాలోనే కాక జిల్లా, రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. అలాగే లీన అకాంక్ష 579మార్కులు, సి. కీర్తి 579 మార్కులు, ఎస్ సజఫ్నా 573 మార్కులు సాధించినట్లు తెలిపారు. 550 మార్కులకుపైగా 18 మంది విద్యార్థులు సాధించగా, 500 మార్కులకుపైగా 47 మంది విద్యార్థులు సాధించారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును.. రద్దు చేసే వరకు పోరాటం

- ముస్లిములపై టిడిపి, జనసేనలవి కపట ప్రేమ
- ముస్లిము జాయింట్ యాక్షన్ కమిటీ


భారీ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లులు రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ముస్లిము జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలాన రఫీక్ జామయి పేర్కొన్నారు. ముస్లిము జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీ విజయవంతమైంది. జెఎసి నాయకులు మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వమని, చట్ట ప్రకారం కోర్టుల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. వక్ఫ్ బిల్లు చట్టం, చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో విచారణ మొదలు పెట్టిందని, కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ సుప్రీంకోర్టు వివరణ కోరిందని గుర్తు చేశారు. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని అవి మొదటి కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని పేర్కొందన్నారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమే అన్నారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపామన్నారు. వక్ఫ్ అనేది అల్లాహ్ ఆస్తి అని ముస్లిములు ఆ ఆస్తి సంరక్షకులన్నారు. అటువంటి అల్లా ఆస్తి బాధ్యత కలెక్టర్‌కు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ముస్లిము మైనార్టీలను అణిచివేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిము జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలాన రఫీక్ జామయి, జేఏసీ కో-కన్వీనర్ మౌలానా మహబూబ్ బాషా రషాది, జేఏసీ నాయకులు అబుబక్కర్, సలాం ఖాన్, దౌలత్ బాష అబ్దుర్రహ్మాన్, మహబూబ్ బాషా, అబ్దుల్ రహిమాన్, ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు నాయకులు నాగేశ్వరరావు, వై. నరసింహులు, రఘురామమూర్తి, పిక్కిలి వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, మహిళా నాయకురాలు రజిత, షాజహాన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తేనే నాగరాజు, వివిధ గ్రామాల మౌలానాలు, ముతవల్లీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో.. మండల టాపర్‌గా రాజరాజేశ్వరి పాఠశాల




ప్రజాశక్తి - కొత్తపల్లి

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కొత్తపల్లి మండల టాపర్‌గా శ్రీ రాజరాజేశ్వరి ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు ఫస్ట్, సెకండ్, థర్డ్ స్థానాల్లో నిలిచారు. బుధవారం వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో శ్రీ రాజరాజేశ్వరి ప్రవేట్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. కొత్తపల్లి మండల టాపర్‌గా శ్రీ రాజరాజేశ్వరి ప్రయివేటు పాఠశాలకు చెందిన బి. ప్రవళిక అనే విద్యార్థి 582 మార్కులు సాధించింది. బి దీపిక 574 మార్కులు సాధించి రెండో స్థానం సాధించింది. ఎన్ ఉషశ్రీ 555 మార్కులు సాధించి మూడో



స్థానం సంపాదించారు. కొత్తపల్లి మండలం మొదటి మూడు స్థానాలు ఒకే పాఠశాల విద్యార్థులు రావడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను ఊరేగింపు చేస్తూ టపాకాయలు పేల్చి సంబరాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మొదటి, మూడు స్థానాలు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రమశిక్షణకు మారుపేరు మా పాఠశాల అన్నారు. ఎంఇఒ ఈనాయతుల్లా మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో 319 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 259 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. మండల టాపర్‌గా శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలకు చెందిన విద్యార్థులు బి. ప్రవళిక 582 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. బి. దీపిక 574 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఉషశ్రీ అనే విద్యార్థి 555 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. ముసలమడుగులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ 542 మార్కులు సాధించి నాలుగో స్థానం సాధించింది. దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రహిమా 540 మార్కులు సాధించి ఐదో స్థానంలో నిలిచింది. మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది.

'పది'లో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని నందికొట్కూరు ఎంఇఒ సుభాన్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు మండలంలోని బ్రాహ్మణ కొట్టుకూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని టి. పావని 581/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అలాగే అదే పాఠశాలకు చెందిన పి మెహరున్ 563/600 సాధించి ద్వితీయ స్థానంలో, జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ (బాలికల) పాఠశాల పి. అనిత 563, జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ (బాలికల) నందికొట్కూరుకు చెందిన ఎ. మనస్విని 560 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. నందికొట్కూరు మండలంలో జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఉర్దూ సంతపేట (గర్ల్స్)లో 100శాతం ఉత్తీర్ణతం సాధించారని తెలిపారు. జడ్పీహెచ్‌ఎస్ వడ్డెమాను పాఠశాల 85శాతం, జడ్పీహెచ్‌ఎస్ దామగట్ల 85శాతం, జడ్.పి.హెచ్.ఎస్ బిజినవేముల 82శాతం, జడ్.పి.హెచ్.ఎస్ బ్రాహ్మణ కొట్టుకూరు 81శాతం, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్(గర్ల్స్) నందికొట్కూరు 76.3శాతం, జడ్పీహెచ్‌ఎస్ మల్యాల 68శాతం, జడ్‌పిహెచ్‌ఎస్(కోట) నందికొట్కూరు 61.54 శాతం, ప్రభుత్వ పాఠశాల నందికొట్కూరు 60.58 శాతం, జడ్పీహెచ్‌ఎస్ కొణిదెల 58.33 శాతం, సిఎస్‌ఐ హైస్కూల్ (ఎయిడెడ్) 50శాతం నందికొట్కూరు మొత్తంలో 73శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులను ఎంఇఒ అభినందించారు.

మండల టాపర్‌గా జెడ్‌పి విద్యార్థి

ప్రజాశక్తి - పగిడ్యాల : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల ప్రథమ స్థానంలో నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇ. చెన్నకేశవ గౌడ్ 570 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచాడు. ఫలితాల్లో మండలంలో నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల 413 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా 342 మంది విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో 82.81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల రెండో స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థిని వై. మోహన సుధా 567 మార్కులు, జె. శివ చరణ్ 562 మార్కులు సాధించి తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 54 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు. 4 విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 39 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు విద్యార్థులు ఫెయిలయ్యారు. ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 86 మంది విద్యార్థులకు గాను 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 28 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులకు గాను 13 మంది ఉత్తీర్ణత సాధించారు. 23 మంది ఫెయిలయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ 85 మంది విద్యార్థుల గాను 76 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 9 మంది ఫెయిలయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 75 మంది విద్యార్థులకు గాను 73 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు ఫెయిలయ్యారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో 38 మంది విద్యార్థులకు గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముగ్గురు ఫెయిలయ్యారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులకు కేవలం 13 మంది ఉత్తీర్ణత సాధించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించలేకపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.


చెన్నకేశవ గౌడ్ (570)





మండల టాపర్‌గా శాంతినికేతన్ విద్యార్థిని



ప్రజాశక్తి - మహానంది : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మహానంది మండలంలో మొత్తం 463 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 311మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ రామసుబ్బయ్య బుధవారం పేర్కొన్నారు. గాజులపల్లి గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా షేక్ ఆధీయ తబస్సుమ్ అనే విద్యార్థిని 572 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే శివరామకృష్ణ పాఠశాలలో ఎ. అరుణ్ 558, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎం. లక్ష్మీదేవి 556, క్రీస్తుజ్యోతి పాఠశాలలో కె. సాయి విష్ణు గౌడ్ 535, తిమ్మాపురంలోని ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన కమలాకర్ అనే విద్యార్థి 565 ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు.

జ్యోతి హైస్కూల్ విద్యార్థినుల ప్రభంజనం



ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న జ్యోతి హైస్కూల్ విద్యార్థినులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. పి. మల్లేశ్వరి అనే విద్యార్థిని 581 మార్కులు, జె. రేష్మా 581 మార్కులతో పాఠశాల టాపర్లుగా నిలిచారు. ఎస్.కె అసిఫా 580 మార్కులు సాధించగా, ఎం. పవిత్ర 571 మార్కులు సాధించింది. ఎం. శ్రీవాణి 571 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు స్కూల్ కరెస్పాండెంట్ నర్ల శేషమ్మ అభినందనలు తెలిపారు.


'పది'లో నారాయణ విద్యా విహార్ విద్యార్థుల ప్రతిభ




ప్రజాశక్తి - ఆత్మకూర్ :పట్టణంలోని శ్రీనారాయణ విద్యా విహార్ హైస్కూల్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి తమ పాఠశాలకు మరింత పేరును తెచ్చారని కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థి హేమంత్ 576 మార్కులు, సిహెచ్ జీవన శ్రావ్య 569 మార్కులు, జుబేరియా 567 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే మరో 30 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించారన్నారు. పాఠశాలలో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణ అయ్యారన్నారు. ఫలితాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందన్నారు. పేద విద్యార్థులకు తమ పాఠశాలలో ప్రత్యేకంగా విద్యా బోధన చేయించడం జరుగుతుందని కరస్పాండెంట్ తెలిపారు.

'పది'లో 'విజయా' నికేతనం

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని విజయానికేతన్ విద్యా సంస్థ పదో తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగుర వేసినట్లు పాఠశాలల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలకు చెందిన లావణ్య 595 మార్కులు, శ్రీవిద్య 591 మార్కులు, జయ ప్రకాష్ 591 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని విద్యార్థులను అభినందించారు. 580కిపైగా 13 మంది అలాగే 500కు పైగా 186 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం విజయానికేతన్ మార్కుల సునామి సృష్టిస్తుందని ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అలాగే అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో మొదటి ర్యాంకు అలాగే జవహర్ నవోదయ ఫలితాలలో నాలుగు సీట్లు సైనిక పాఠశాలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీట్లు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జీ మురారి వేణుగోపాల్, కో-ఆర్డినేటర్లు బ్రహ్మం, జహీర్, హాస్టల్ ఇన్‌ఛార్జీ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి విజయానందం జరుపుకున్నారు.


సంబరాలు చేసుకుంటున్న డైరెక్టర్, సిబ్బంది

ఎంజెపి విద్యార్థులందరూ పాస్




ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైల మండలం సున్నిపెంటలోని మహాత్మ జ్యోతిబా పూలే ఎపి బిసి డబ్ల్యూ రెసిడెన్షియల్(బాయ్స్) పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానాచార్యులు జవహర్ బుధవారం తెలిపారు. పాఠశాలలో మొత్తం 164 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందులో అందరు పాసైనట్లు పేర్కొన్నారు. ఇందులో 80 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులొచ్చాయని తెలిపారు. ఇందులో కర్నూలుకు చెందిన పి. రంజన్ అనే విద్యార్థి 592 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారన్నారు. పాఠశాలలో విద్యార్థులందరూ పాసైన ఆనందంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఆనంద డోలికలలో మునిగిపోయి రంగులతో సంబరాలు చేసుకున్నారు. ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

లిటిల్ ఏంజెల్స్‌లో 100శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి - వెలుగోడు : లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు 2024-25 పదో తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేలు బుధవారం పేర్కొన్నారు. లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు 36 మందికి 36 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్లో పాస్ అయ్యారన్నారు. మొదటి స్థానంలో మండల టాపర్‌గా డిపోల్ పాఠశాల విద్యార్థిని సాయి స్ఫూర్తి 596 మార్కులు, రెండో స్థానంలో లిటిల్ పాఠశాల విద్యార్థిని చరణ్య(బాలికల విభాగంలో)591 మార్కులు, సైఫ్ అలీ ఖాన్ (బాలుర విభాగంలో) 567 మార్కులు సాధించినట్లు చెప్పారు. మోడల్ పాఠశాల విద్యార్థి సాధిక్ బాష 588 మార్కులు, జెడ్‌పిహెచ్ ఉర్దూ పాఠశాల విద్యార్థిని చాందిని 577 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

'విజేత' విజయభేరీ

- మండల టాపర్‌గా స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - ఆస్పరి

పదో తరగతి ఫలితాల్లో విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారని కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. విజేత స్కూల్ విద్యార్థులు బి.ప్రణవి 577, కె.రామకృష్ణ 577 మార్కులు సాధించి మండల ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఎస్.కార్తీకేయ 575 మార్కులు సాధించి మండల సెకండ్ ర్యాంకు, సి.రామాంజనేయులు 567 మార్కులతో మండల మూడో ర్యాంకు సాధించారని చెప్పారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధించామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. 70 మందికి గాను 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులు మిఠాయిలు పంచిపెట్టి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆస్పరిలోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన రమేష్ కుమార్తె బి.ప్రణవి 577, యాటకల్లు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ సుధాకర్ కుమారుడు కె.రామకృష్ణ 577, బిణిగేరి గ్రామం మధ్యతరగతి కుటుంబానికి చెందిన రమాదేవి కుమారుడు ఎస్.కార్తీకేయ 575, యాటకల్లు గ్రామానికి చెందిన సుదర్శన్ కుమారుడు సి.రామాంజనేయులు 567 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.






మోడల్‌లో ఉత్తమ ఫలితాలు : ఏపి మోడల్ స్కూల్ విద్యార్థి యు.చక్రపాణి 554, జొహరాపురం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి సి.యోగి 540, ములుగుందం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి జి.వసంత కుమార్ 529, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థి హెచ్.అశ్విని 549, కారుమంచి జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి జి.సాయి మానస 468, చిన్నహోతూరు జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి టి.పురుషోత్తం 465, నగరూరు జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి పి.కోదండ రాముడు 463, ఆస్పరి జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి డి.రేవంత్ కుమార్ రెడ్డి 451 పాఠశాల టాపర్లుగా నిలిచారు. పది పరీక్షల్లో మండలం మొత్తం 57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తిరుమలరావు తెలిపారు.






'నేషనల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో నేషనల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని నేషనల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారన్నారు. మొత్తం 153 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 149 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి స్థానాన్ని రిత్విక సాయి 581, ద్వితీయ స్థానాన్ని మనస్విని 576, తృతీయ స్థానాలను హాసిని, జి.భాస్కర్ 569 సాధించారని వివరించారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.

అక్షరశ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

అక్షరశ్రీ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపారు. కె.గౌతమి నంద 597 మార్కులు సాధించి





స్టేట్ టాపర్‌గా నిలిచారు. అలాగే దిశా గౌడ్ (596), సంజన (595), మనస్విని (593), విజయ నాథ్ రెడ్డి (593), హర్షిత (592), లలిత (592), జశ్వంత్ (592), రోషన్ (592), జాహ్రా ఖతీబ్ (591), ఆకాష్ రెడ్డి (590) సాధించి విజయ శంఖారావం మోగించారు. ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సహకరించిన వారి తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ ఎం.మేఘనాథ్‌రెడ్డి బుధవారం అభినందనలు తెలిపారు.

కోసిగి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కోసిగి



పదో తరగతి ఫలితాల్లో కోసిగి మండల విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఎంఇఒలు మొయినుద్దీన్, శోభారాణి తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. మండలంలో మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలలు, ఒక ప్రయివేట్ స్కూలు ఉందన్నారు. ఇందులో 455 మంది బాలురు, 382 మంది బాలికలు మొత్తం 837 మంది పదో తరగతి పరీక్షలు రాశారన్నారు. 261 మంది బాలురు, 208 మంది బాలికలు మొత్తం 469 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలానికి 56.25 శాతం ఉత్తీర్ణత వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన దుద్ది గ్రామానికి చెందిన షేక్ అఫ్రీన్ 555 మార్కులు, బాలికల ఉన్నత పాఠశాలలో 549 మార్కులతో చిన్నయశ్రీ, ఆదర్శ పాఠశాలలో 546 మార్కులతో పి.వినయ్ కుమార్ టాపర్లుగా నిలిచారన్నారు. మంచి మార్కులు సాధించి రెండు, మూడో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

మండల టాపర్‌గా జడ్‌పి విద్యార్థిని

ప్రజాశక్తి - హాలహర్వి

పదో తరగతి ఫలితాల్లో హాలహర్వి మండల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఎంఇఒ ఈరన్న తెలిపారు. బుధవారం ఆయన




మాట్లాడారు. మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా పాఠశాల ఉన్నాయని తెలిపారు. హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.ప్రతిభ 578 మార్కులతో మండల ఫస్ట్ ర్యాంకు, చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.వసంత 561 మార్కులతో రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఉత్తీర్ణతలో కెజిబివి 79 శాతంతో మొదటి స్థానంలో, అర్ధగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మండల టాపర్‌గా నిలిచిన ప్రతిభకు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హుసేని అభినందనలు తెలిపారు.

'పది'లో ప్రభుత్వ పాఠశాల ప్రతిభ

ప్రజాశక్తి - చిప్పగిరి

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎంఇఒ-1 సావిత్రమ్మ, ఎంఇఒ-2 శ్రీనివాస్ రెడ్డి, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 210 మంది పరీక్షలు రాయగా 107 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.




అందులో రామదుర్గం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి యువరాజు 539 మార్కులు సాధించారని, 51 శాతం వచ్చినట్లు చెప్పారు. కెజిబివి పాఠశాలలో మొత్తం 38 మంది పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించారని, చరణ్య 519 మార్కులు సాధించారని తెలిపారు. 66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య చెప్పారు. చిప్పగిరి ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థి ఆర్.షేక్షావలీ 547 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

'పది'లో అమ్మాయిలదే అగ్రస్థానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

పదో తరగతి ఫలితాల్లో మండలంలో అమ్మాయిలు అగ్రభాగంలో నిలిచినట్లు ఎంఇఒ-1 రామాంజనేయులు, ఎంఇఒ-2 నీలకంఠ తెలిపారు. బుధవారం వారు



ఎంఇఒ నీలకంఠ



మాట్లాడారు. మండలంలో పది ఉన్నత పాఠశాలల్లో 55.77 శాతం ఉత్తీర్ణత నమోదయినట్లు తెలిపారు. జడ్‌పి హైస్కూళ్లలో గోనెగండ్ల 40.19, హెచ్.కైరవాడి 50.68, కులుమాల 43.18, చిన్నమరివీడు 60, పెద్దనేలటూరు 26.79, వేముగోడు 48.72, ఎర్రబాడు 52, కున్నూరు




60, కెజిబివి 56.41, ఎపి మోడల్ స్కూల్ 64.89 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. కులుమాల జడ్‌పి హైస్కూల్ నుంచి జె.ప్రగతి 573 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కెజిబివి నుంచి వై.స్నేహ 568 మార్కులతో రెండో స్థానం, గోనెగండ్ల జడ్‌పి స్కూల్ నుంచి వి.నందిని 563 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని చెప్పారు.

వీవర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ



విద్యార్థి ప్రేమ్ గణేష్‌కు మిఠాయిలు తినిపిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పదో తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ప్రేమ్ గణేష్ 588 మార్కులతో ప్రతిభ చాటారు. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రేమ్ గణేష్ 588 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ భూషణ్ రెడ్డి విద్యార్థిని అభినందించి మిఠాయిలు తినిపించారు. ఉపాధ్యాయులు మురళీధర్ రావు, ఈరన్న పాల్గొన్నారు.

మట్కా రాస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - కోసిగి

మట్కా రాస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హనుమంత రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వెనుక గ్రామానికి చెందిన కురువ లింగారెడ్డి, మరో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నాటుసారా అమ్ముతూ, మట్కా చీటీలు రాస్తుండగా దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 39 లీటర్ల నాటు సారా, రూ.3,100 నగదు, 3 మట్కా చీటీలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. హెచ్‌సి మల్లికార్జున, పిసిలు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రాము, ప్రతాప్ పాల్గొన్నారు.

పదిలో విద్యార్థుల 'ప్రతిభ'

ప్రజాశక్తి - కౌతాళం

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 11 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించి ప్రతిభ హైస్కూల్ పేరును మారు మోగించారన్నారు. చూడి దుర్గా శివప్రసాద్ 564 మార్కులతో కౌతాళం టాపర్‌గా, బి.శ్రీనివాసులు 557, ఎంబి.సునైన 547, జి.విద్యశ్రీ 544, బి.కుమార్ 536, కె.సాయిభారత్ 517, ఆర్.సారిక 516, వై.మధుసూదన్ రెడ్డి 513, ఎంబి.షేక్షావలి 510, వై.మౌనిక 507, వి.స్నేహ నందిని 501 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ యాజమాన్యం అభినందనలు తెలిపింది.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం













అత్యధిక ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు.

మండల టాపర్‌గా 'బదినేహాల్' విద్యార్థి

ప్రజాశక్తి - కౌతాళం

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని బదినేహాల్ జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.మహ్మద్ యాసీన్ 566 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు హరినాథరావు, ఎంఇఒ-2 శోభారాణి తెలిపారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాల ఫలితాలను విడుదల చేశారు. కౌతాళం జిల్లా పరిషత్ హైస్కూల్ 180 విద్యార్థులు పరీక్షలు రాయగా 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. నేసే మణికంఠ 522 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. హాల్వి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 123 మంది పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 521 మార్కులతో అనిత స్కూల్ టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. బదినేహాల్ హైస్కూల్‌లో 123 విద్యార్థులు పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, మహ్మద్ యాసీన్ 566 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారని చెప్పారు. నదిచాగి హైస్కూల్‌లో 45 మంది పరీక్షలు రాయగా 36 మంది ఉత్తీర్ణత సాధించారని, పింజరి ఖాజాబీ 549 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఎరిగేరి హైస్కూల్‌లో 123 మంది పరీక్షలు రాయగా 48 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వి.వినోద్ 534 మార్కులతో టాపర్‌గా నిలిచారు. కామవరంలో 72 మంది పరీక్షలు రాయగా, 18 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, వి.విజయలక్ష్మి 499 మార్కులతో టాపర్‌గా నిలిచారని చెప్పారు. బాపురం హైస్కూల్‌లో 32 మంది పరీక్షలు రాయగా 19 మంది ఉత్తర్ణత సాధించినట్లు, ఈసమ్మ 461 మార్కులతో టాపర్‌గా నిలిచారని తెలిపారు. చూడి హైస్కూల్‌లో 28 విద్యార్థులు పరీక్షలు రాయగా 8 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, కె.శ్రావణి 502 మార్కులతో టాపర్‌గా నిలిచారని చెప్పారు. రౌడూరు హైస్కూల్‌లో 23 మంది పరీక్షలు రాయగా 14 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు, చాకలి బి.విశాలాక్షి 537 మార్కులతో టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఉప్పరహాల్ జడ్‌పి కన్నడ హైస్కూల్‌లో 27 మంది పరీక్షలు రాయగా, 13 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, చాకలి భరత్ కుమార్ 510 మార్కులతో టాపర్‌గా నిలిచారని చెప్పారు. కుంటనహాల్ కన్నడ హైస్కూల్‌లో 31 మంది పరీక్షలు రాయగా 11 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, పి.బడేసా 462 మార్కులతో టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఉరుకుంద హైస్కూల్‌లో 37 మంది పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, జగదీశ్వర్ 480 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు చెప్పారు. కౌతాళం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 36 మంది పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, ఎం.రక్షిత 558 మార్కులతో మొదటి, ఇందు 532 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఎంఇఒ-2 శోభారాణి అభినందించారు.





వివాహ వేడుకలో పాల్గొన్న విరుపాక్షి రెడ్డి

ఘనంగా విఆర్‌ఓ రఘు వివాహ వేడుకలు

ప్రజాశక్తి - నందవరం

ముగతి గ్రామానికి చెందిన విఆర్‌ఓ రఘు వివాహ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా వైసిపి బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి నందవరం ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నాయకులు ఉరుకుందప్ప, సుభాష్, సాయిబాబు రెడ్డి పాల్గొన్నారు.

మెరిసిన 'అమరావతి' విద్యార్థులు



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో అమరావతి స్కూల్ విద్యార్థులు మెరిశారని స్కూల్ కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో 588 మార్కులు అమరావతి పాఠశాల విద్యార్థి జి.కళ్యాణ్ బాబు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. పాఠశాలలో 575 మారుకలకు పైగా ఇద్దరు విద్యార్థులు, 550కి పైగా నలుగురు విద్యార్థులు, 520కి పైగా ఐదుగురు విద్యార్థులు 500కి పైగా ఆరుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన శీను



ప్రజాశక్తి ఆస్పరి : ఆస్పరి సబ్ రిజిస్ట్రార్‌గా శీను బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆస్పరిలో విధులు నిర్వర్తిస్తున్న సబ్ రిజిస్ట్రార్ శశిధర్ కర్నూలు డిఆర్ కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి బదిలీపై ఆస్పరికి వచ్చినట్లు చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా పొలం, లేఅవుట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటేనే రిజిస్ట్రేషన్లు చేస్తామని తెలిపారు.

వైభవంగా కట్టెల తిప్పన్న తాత రథోత్సవం

ప్రజాశక్తి ఆస్పరి

మండలంలోని చిగిలి గ్రామంలో వెలసిన శ్రీగిరి కట్టెల తిప్పన్న తాత రథోత్సవం బుధవారం కనుల పండువగా సాగిందని ఆలయ ధర్మకర్త రాఘునంద రెడ్డి తెలిపారు. ఉదయం స్వామివారి ఆలయంలో అర్చకులు తిప్పన్న తాతకు పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి స్వామి వారికి గంగపూజ, ఆకుపూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం, మహామంగళారతి వంటి పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలు బిణిగేరి, నగరూరు, శంకరబండ, హలిగేర, తంగరడోన గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మస్తాన్ వలీ బందోబస్తు నిర్వహించారు. సర్పంచి జయమ్మ, ఎంపిటిసి రాధాకృష్ణ, నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, టిడిపి నాయకులు చంద్రశేఖర్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్, రామదాసు, వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ రామాంజనేయులు, వేణు, యువరాజు, మల్లి, లక్ష్మన్న, శంకర్ పాల్గొన్నారు.

శ్రీకట్టెల తిప్పన్న తాతను ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి దర్శించుకున్నారు. ముందుగా సర్పంచి జయమ్మ, ఎంపిటిసి రాధకృష్ణ, వైసిపి నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, బిణిగేరి సర్పంచి వెంకటేష్, వైసిపి నాయకులు లక్ష్మన్న, మునిస్వామి, పురుషోత్తం రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, నాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు.







'శ్రీవైష్ణవి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మంత్రాలయం

పదో తరగతి ఫలితాల్లో శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వైష్ణవ సంజన అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 55 మంది ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.రాఘవేంద్ర బుధవారం తెలిపారు. ఇందులో వి.సంజన, జై.రస్మిత 586 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. 550 మార్కులకు పైగా 8 మంది, 500కి పైగా 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను జీనియస్ గ్లోబల్ స్కూల్ అధినేత జి.గంగాధర్ రెడ్డి అభినందించారు. రాఘవేంద్ర, హెచ్ఎంలు అశ్విని, శ్రుతి పాల్గొన్నారు.

అలాగే శ్రీపరిమళ విద్యానికేతన్ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. శ్రీరాఘవేంద్రస్వామి మఠం నిర్వహణలో ఉన్న శ్రీపరిమళ విద్యానికేతన్ పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ఎఒ, రిటైర్డ్ ఎఇఒ కె.ఈరన్న తెలిపారు. 563 మార్కులతో గొల్ల అంజలి మంచి పేరు తెచ్చినట్లు పేర్కొన్నారు. ఫస్ట్ క్లాస్‌లో 21 మంది, సెకండ్ క్లాస్‌లో 5గురు, థర్డ్ క్లాస్‌లో ఒకరు పాస్ అయినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు, కరస్పాండెంట్ సురేష్ కోనాపూర్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, వనశ్రీ అభినందించారు.

'పది'లో ప్రభుత్వ పాఠశాల ప్రతిభ

- మండల టాపర్‌గా బి.కావ్య





ప్రజాశక్తి - ఆలూరు

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా కొనసాగించారు. మండలంలో 932 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 478 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.కావ్య 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల టాపర్‌గా 564 మార్కులతో ఎస్.రోహిత్, అంబేద్కర్ గురుకుల పాఠశాల సెకండ్ ప్లేస్ 556 మార్కులతో ప్రేమ్ కుమార్, ప్రభుత్వ బాయ్స్-1 పాఠశాల టాపర్‌గా 577 మార్కులతో శ్రీకాంత్, సెయింట్ జాన్స్ పాఠశాల టాపర్‌గా 575 మార్కులతో కె.సతీష్ కుమార్, గిరిజన గురుకుల బాలికల పాఠశాల టాపర్‌గా 564 మార్కులతో పి.అంజలి, మోడల్ స్కూల్ పాఠశాల టాపర్‌గా 549 మార్కులతో ఎన్.ప్రవల్లిక, మోడల్ స్కూల్ పాఠశాల సెకండ్ ప్లేస్‌లో 548 మార్కులతో ఎం.అంజలి, హులేబీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల టాపర్‌గా 558 మార్కులతో కె.ప్రవీణ్ కుమార్ సాధించారు. బుధవారం ఎంఇఒలు కోమల దేవి, చిరంజీవి రెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.

ఎఫ్ఆర్ హైస్కూల్ విజయభేరీ



ప్రజాశక్తి- దేవనకొండ

పదో తరగతి ఫలితాల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు విజయభేరీ మోగించారని కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. బండారి అఖిల 556 మార్కులతో మండల టాపర్ నిలిచినట్లు తెలిపారు. మొత్తం 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. దేవనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ 541 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని ఎంఇఒ తిమ్మారెడ్డి తెలిపారు. కప్పట్రాళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి శైలజ 536, గుండ్లకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి తేజస్ కుమార్ 534 మార్కులు, కెజిబివి విద్యార్థి ఉమాదేవి 525, తెర్నేకల్ జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి సాగర్ 528, పి.కోటకొండ జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి శశికళ 455, కె.వెంకటాపురం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి వెంకటేశ్వర 451, కరివేముల జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి మాధురి 461, రెయిన్‌బో స్కూల్ విద్యార్థిని వర్షిత 490 మార్కులతో ప్రథమ స్థానాల్లో నిలిచారన్నారు.

'పది'లో కెజిబివి విజయభేరి



ప్రజాశక్తి - నందవరం

నందవరం కెజిబివి విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయభేరి మోగించారు. బుధవారం ప్రిన్సిపల్ శైలజ మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 86 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. ముగ్గురు విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరును తీసుకొచ్చారని తెలిపారు. ఓ.అమృత 530, వి.జెస్సీ 512, జి.రహేళమ్మ 508 మార్కులు సాధించారని చెప్పారు. మండలంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి కెజిబివి సత్తా చాటామని తెలిపారు.

మెరిసిన 'శ్రీచైతన్య' ఆణిముత్యాలు

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య-1, శ్రీచైతన్య-2 పాఠశాలల్లో విద్యార్థులు మెరిశారు. బుధవారం పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి మిఠాయిలు పంచుకుంటూ బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. విద్యార్థిని ఎమ్‌డి.సాయి నందిని 596 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. శ్రుతి 594, తనీష్, నవ్యత 591, సాయి ప్రణవి 590 మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారు. రెండు పాఠశాలల్లో కలిపి 590 మార్కులు సాధించిన విద్యార్థులు 5గురు, 580 మార్కులు 11 మంది, 575 మార్కులు 14 మంది, 550 మార్కులకు పైగా 28 మంది, 500 మార్కులకు పైగా 52 మంది విద్యార్థులు సాధించినట్లు పాఠశాలల ప్రిన్సిపల్స్ గౌసియా ఖానమ్, హరికృష్ణ తెలిపారు. ఎఒ అశోక్, అకాడమిక్ డీన్ అశోక్, మహబూబ్ వలీ పాల్గొన్నారు.



సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ



సంబరాలు చేసుకుంటున్న మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో 163 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గల తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో చదివే విద్యార్థుల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించారని బుధవారం ఉపాధ్యాయులు తెలిపారు. 9 మంది విద్యార్థులకు 500కి పైగా మార్కులు వచ్చాయన్నారు. రాఘవేంద్ర 560, అక్షయ 558, కె.దేవి 556 చొప్పున మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు తెలిపారు.

పదిలో ఫెయిల్ అయ్యానని విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు కోటవీధికి చెందిన సిద్ధార్ధ్ పదో తరగతిలో ఫెయిల్ అయ్యానని బుధవారం మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఆలూరు కోటవీధికి చెందిన శీను, దానమ్మ దంపతులకు ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వీరిలో చిన్న కొడుకు సిద్ధార్ధ్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. బుధవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయినట్లు తెలుసుకొని తండ్రి ఇంట్లో నుంచి బయటికి వెళ్లగానే తలుపులు మూసుకొని ఉరి వేసుకున్నట్లు తెలిపారు. అనుమానం వచ్చిన తండ్రి తలుపులు పగలగొట్టి ఉరి వేసుకున్న సిద్ధార్థ్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు బళ్లారికి రెఫర్ చేశారు.



కల్లుబావి సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం దీక్ష

ప్రజాశక్తి - ఆదోని

కల్లుబావిలో సమస్యలు తిష్టవేశాయని, పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో దీక్షకు దిగారు. బుధవారం సచివాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడారు. ఆదోని పట్టణం కల్లుబావిలో ఉన్న శ్మశాన వాటికకు ప్రహరీ, రోడ్డు, నీటి సౌకర్యం కల్పించి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న మాట్లాడుతూ... ఆదోని మున్సిపాలిటీ పరిధి కల్లుబావిలో ఉన్న శ్మశానం సుమారు 10 వేల కుటుంబాలకు (కల్లుబావి, శంకర్ నగర్, భాస్కర్ రెడ్డి నగర్, వైఎస్ఆర్ నగర్, భీమ్ రెడ్డి నగర్) సంబంధించిందని తెలిపారు. ఈ శ్మశాన వాటికకు ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళల్లో కుక్కలు, పందులు మృతదేహాలను బయటకు తీసి వాటి అవయవాలను ఇళ్ల మధ్యలోకి తీసుకొస్తున్నాయని చెప్పారు. అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. శ్మశాన వాటికకు ప్రహరీ, నీటి సౌకర్యం, రోడ్డు, రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శంకర్ నగర్, ప్రకాష్ నగర్ కాలనీల్లో మహిళకు పబ్లిక్ మురుగుదొడ్లు నిర్మించాలని, శంకర్ నగర్‌లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ మరమ్మతు పనులు చేపట్టి మహిళలకు ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మాలగేరి ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటి సమస్య పరిష్కారానికి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలన్నారు. శ్మశాన వాటిక దగ్గర డెత్ ఎంట్రీ చేసే వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ నాయకులు నాగరాజు, వీరేష్, ఖాన్, మల్లయ్య, రాజు, అంజిని, రాముడు, మల్లికార్జున పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న నాయకులు

మేడే స్ఫూర్తితో పోరాటాలు

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ కోరారు. బుధవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు పాండురంగడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మేడే ఉత్సవాలను మండల కార్మిక వర్గం జయప్రదం చేయాలని కోరారు. కార్మిక హక్కులపైనా, చట్టాలపైనా దాడి చేస్తున్న కార్పొరేట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దామని, ఐక్య పోరాటాలే సమస్యలకు పరిష్కారం మార్గమని తెలిపారు. పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బడా పారిశ్రామిక, కార్పొరేట్ల కోసం నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గ చట్టాల అమలు కోసం పోరాడదామని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, మండల నాయకులు నాగేష్, రమేష్, సుధాకర్, రవీంద్ర, జ్యోతి, వెంకటలక్ష్మి, ఇనాయతుల్లా, అంజి, నాగేంద్ర, మహేంద్ర, రాము, రంగడు, రాముడు, బండ్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

- ఎంపిపి ఈరన్న

ప్రజాశక్తి - కోసిగి

మండలంలో తాగు నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి పెండేకల్లు ఈరన్న తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కోసిగిలోని 1వ వార్డులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గతంలో రెండు బోర్లు వేయించారని, ప్రస్తుతం అక్కడ ఉప్పు నీరు సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వేయించిన బోర్ల నుంచి తాగునీటిని వినియోగించుకుని ఆయా కాలనీల ప్రజలకు అందించాలని తెలిపారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు. గతేడాది నుంచి ఎంపిటిసిలకు, సర్పంచులకు జీతం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, నెలకొన్న సమస్యలపై చర్చించారు. మరో మూడు నెలల తర్వాత జరిగే మండల సమావేశంలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎంపిపి

శ్రీవీరశైవాగమ విద్యాపీఠం విద్యార్థుల దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని సంతేకుడ్లూరు గ్రామ సమీపంలో శ్రీవీరశైవాగమ 2025-26 విద్యా సంవత్సరానికి నూతన విద్యార్థుల ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల అధ్యాపకులు తెలిపారు. విద్యార్థులందరూ ఆగమ విద్యను మరింతగా సాధన చేస్తూ, మరింత మందికి ఆగమ విద్యనభ్యసించి పాఠశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలతో పాటు బయోడేటా ఫారంతో జూన్ 10లోపు సమర్పించాలన్నారు. 5 నుంచి 7వ తరగతి వరకు చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. 12 నుంచి 14 ఏళ్లలోపు వయస్సు ఉండాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు బయోడేటా, పూర్తి చిరునామా, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, 7వ తరగతి ఉత్తీర్ణత పత్రం, రెండు ఫొటోలు ఇవ్వాలన్నారు. జూన్ 14, 15న రెండు రోజులు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. 16న అరులైన విద్యార్థులను ప్రకటిస్తారన్నారు. రెండు రోజులపాటు విద్యార్థులకు పీఠంలోని వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 72076 41008 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.



పొగాకు కొనుగోలు చేయాలి

- రైతులను మోసం చేస్తున్న కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి -దేవనకొండ

మండల వ్యాప్తంగా రైతాంగం దగ్గర ఉన్న పొగాకును ఆయా కంపెనీలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేయని కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ డిమాండ్ చేశారు. పొగాకు రైతులను ఆదుకోవాలని, వారి దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో 800 ఎకరాల మేర పొగాకును సాగు చేశారని, పొగాకు సాగుకు ముందు రైతులకు ఆయా కంపెనీలు ఆశలు, భ్రమలు కల్పించి తీరా ఇప్పుడు మోసం చేస్తున్నాయని విమర్శించారు. సాగు సందర్భంగా మొక్కలు, ఇతర ఖర్చులు కంపెనీ భరిస్తుందని.. పంట వచ్చిన తర్వాత క్వింటాకు రూ.15 వేలు చెల్లించి కొనుగోలు చేస్తామని చెప్పి తీరా పంట విరివిగా వచ్చిన తర్వాత 5 నుంచి రూ.8 వేలకు కొంటూ.. 'క్వాలిటీ లేదు. పంటలో నాణ్యత తక్కువ ఉంద'నే పేరుతో రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. దేవనకొండ, పొట్లపాడు, కుంకనూరు, వెలమకూరు, కరివేముల తదితర గ్రామాల రైతుల దగ్గర ప్రస్తుతం పొగాకు పంట అమ్మకానికి ఉందని తెలిపారు. కంపెనీలు కొనుగోలు చేయలేమని చెప్పి చేతులెత్తేస్తూ రైతులను మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని విమర్శించారు. కంపెనీలతో మాట్లాడాలని రైతులకు అన్యాయం చేసే కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. సిపిఎం నాయకులు పాండురంగడు, సురేంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీరశేఖర్

'ఆదర్శ'లో ఉత్తమ ఫలితాలు





ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం పెద్దపాడు ఆదర్శ పాఠశాల జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల్లో ఒకటిగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.ఈరన్న రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. 93 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 83 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బి.మమత 565, పి.శైలజ 563, ఎస్.తబసుం 560 మార్కులతో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మధు నరసింహులు అభినందనలు తెలిపారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆదోని

ఇంటర్‌లో స్టేట్ టాపర్ మార్కులు సాధించిన అఖిల అనే పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసేందుకు దాతలు ముందుకొస్తున్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అభిమాని, అజ్ఞాత వ్యక్తి అఖిలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆ మొత్తాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, బిఆర్.అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నవీన్ విద్యార్థిని అఖిలకు ఆదోనిలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన ఎం.అఖిల సీనియర్ ఎంపిసిలో 953/1000 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్‌గా నిలిచారని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆమె విద్యనభ్యసించారని చెప్పారు. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో తల్లి గ్రామమైన బైచిగేరిలో తాత వారి ఇంటి నుంచి రాకపోకలు సాగిస్తూ విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదివేందుకు ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఆటంకంగా మారాయని, గమనించిన గ్రామానికి చెందిన యువకులు సహాయం అందించారని చెప్పారు. దాతలు ముందుకొచ్చి పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసి ఉన్నత చదువులకు సహకరించాలని కోరారు. తమ సొసైటీ తరపున చదువుకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.



'వేదవతి'కి నిధులు కేటాయించాలి

- సాధన సమితి సభ్యులు

ప్రజాశక్తి-ఆలూరు

వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని వేదవతి ప్రాజెక్టు సాధన సమితి కన్వీనర్ పెద్దహరివాణం ఆదినారాయణ కోరారు. బుధవారం ఆలూరులోని అంబేద్కర్ సర్కిల్‌లో వేదవతి సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి, తహశీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన ఆలూరు పజలు తాగునీటికి తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడ్డారని తెలిపారు. వేదవతి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాన్ని 8.5 టిఎంసిల సామర్థ్యంతో నిర్మిస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగునీరు అందుతుందని చెప్పారు. వేదవతి ప్రాజెక్టుతో నల్లరేగడి భూములు కలిగిన హాలహర్వి, ఆలూరు, హోళగుంద, చిప్పగిరి, ఆదోని, కౌతాళం మండలాలకు తాగు, సాగునీరు అందించేందుకు వేదవతి ప్రాజెక్టు పనులను ప్రారంభించి మొదటి దశలోనే నిధులు మళ్లించి అర్ధాంతరంగా ఆపేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రాజెక్టుకు కావాల్సిన భూసేకరణ కోసం ప్రత్యేకంగా వెంటనే నిధులు విడుదల చేయాలని, నిర్వాసితులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు. బడ్జెట్ నిబంధనల్లో సవరణలు చేసి అంచనా మొత్తం 25 శాతం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రామలింగయ్య, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, రాయలసీమ జల సాధన కమిటీ నాయకులు దశరథ రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప, పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, మానవ హక్కుల వేదిక నాయకులు యుజి.శ్రీనివాసులు, పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునిస్వామి, రైతుసంఘం నాయకులు సవారప్ప, ఈరన్న, నారాయణ పాల్గొన్నారు.



అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా చేపడుతున్న సాధన సమితి సభ్యులు

నేడు అంబేద్కర్ నాటక (డ్రామా) ప్రదర్శన

- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక (డ్రామా) ప్రదర్శన గురువారం ప్రదర్శిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. అంబేద్కర్ కళా రూపాన్ని 50 మంది రంగస్థలం నటులతో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ ఓపెన్ థియేటర్ (సోమప్ప సర్కిల్ దగ్గర) ప్రదర్శిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆనంద్ రాజ్ మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - నందవరం

సోమలగూడూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు సుందరం కుమారుడు ఆనంద్ రాజ్ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆనంద్ రాజ్ పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి, మిల్లు నారాయణరెడ్డి, ఖాసీం వలీ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఆనంద్ రాజ్ మృతి పార్టీకి తీరని లోటు

- మాధవరావు దేశాయ్

ఆనంద్ రాజ్ మృతి పార్టీకి తీరని లోటని టిడిపి నాయకులు మాధవరావు దేశాయ్ తెలిపారు. ఆయన మరణం పట్ల మాధవరావు దేశాయ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఆనంద్ రాజ్ ఆయన తండ్రి సుందరం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్‌గా పని చేశారన్నారు. ఆయన కుటుంబం పార్టీ బలోపేతానికి కృషి చేసిందని తెలిపారు.

మండల టాపర్‌గా 'శ్రీవైష్ణవి'

ప్రజాశక్తి - మంత్రాలయం

పదో తరగతి ఫలితాల్లో స్థానిక శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని వి.సంజన, జె.రస్మిత 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండలంలోని మాధవరం గ్రామంలోని సెయింట్ థామస్ మార్తోమా పాఠశాల విద్యార్థి ఎంపి.ఉమేష్ 581 మార్కులతో రెండో స్థానంలో, స్థానిక శ్రీపరిమళ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని గొల్ల అంజలి 563 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి మొత్తం 1,617 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 762 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒలు మొయినుద్దీన్, రాఘన్న బుధవారం తెలిపారు.

రిడ్జ్ లో ఘనంగా 'స్వర' మహోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగర శివార్లలోని లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో బుధవారం 'స్వర' మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథి రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య ,ఆఫీసర్ కమాండిగ్ 9(ఎ) బాలికల బెటాలియన్ కల్నల్ జోబీ ఫిలిప్ తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాళ్ళను సైతం కరిగించే శక్తి సంగీతానికి ఉందనీ, లలిత కళల్లో మనిషిని ఆహ్లాదపరిచే కళ సంగీతమని, విద్యార్థులు చదువులతో పాటు అనేక సృజనాత్మక కళలను అలవరచుకోవాలన్నారు. మానవుడు తన జీవనయానంలో ఎదురయ్యే అలసటను యాంత్రికతను దూరం చేసుకోవడానికి కళలను, కవితల్ని ఆలంబనగా చేసుకొని విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడని తెలిపారు. పాఠశాల సి.ఇ.ఓ గోపీనాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇటువంటి కార్యక్రమం జరగడం ఇదే తొలిసారని, అది కూడా ఈ ఉత్సవానికి తమ పాఠశాల వేదిక అయినందుకు తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పతకాలు అంద జేశారు. పాఠశాల కో సిఇఒ సౌమ్యా గోపీనాథ్ , రవీంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ జివిఎమ్.మోహన్ రవీంద్ర విద్యాసంస్థల సలహాదారు మమత, రవీంద్ర గ్లోబల్ స్కూల్ సిఇఒ వంశీ,. కో.సి.ఇ.ఓ. సుప్రియ ,డీన్ రాజేంద్రన్ ,, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


స్వర మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అథిలులు పుల్లయ్య, జోజిఫలఫ్

28న కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భవన్ నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం పునరుద్ధరణ కు ఈనెల 28 కర్నూలు కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం నగర ఉపాధ్యక్షులు టి. రాముడు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కార్మిక కర్షక భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ సమావేశం ఎస్. కాజా పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు టి రాముడు, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు కె. సుధాకరప్ప, ఆర్ నరసింహులు, జి. ఏసు , ఓల్డ్ సిటీ నాయకులు డి. అబ్దుల్లా, పెయింటర్ యూనియన్ నాయకులు ఎం.ఏసు ,ఎలెక్ట్రిషియన్ బతకన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేశారని ఎన్నికల్లో భవనిర్మాణ కార్మికుల ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇంతవరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఎన్నికల ముందు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భవన్ నిర్మాణ కార్మికులు సమావేశాల్లో జగన్ ప్రభుత్వం ఇసుక అందుబాటులో లేకుండా కార్మికులకు పనులు లేకుండా చేస్తుందని సంక్షేమ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా అక్రమంగా 1210 జీవోను తీసుకొని వచ్చారని, మేము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని అనేక సమావేశాల్లో వాగ్దానం చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు నోరు మెదపక పోవడం ఏమిటి అని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే భవనిర్మాణ కార్మికుల బ్రతుకులు బాగుపడతాయని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందని వారు తెలిపారు. వెంటనే సంక్షేమ బోర్డు పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేకపోతే ఈనెల 28న కర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలో భవనిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుంది ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

భవననిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

కార్మిక సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు పట్టణంలో ప్రయివేటు వ్యక్తుల స్థలంలో పునాదులు తీస్తూ మట్టి పెల్లలు మీద పడి చనిపోయిన ఇద్దరు భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆ కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. మట్టి పెల్లలు పడి మృతి చెందిన భవనిర్మాణ కార్మికుల భౌతిక కాయాలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంజి. అంజిబాబు, సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప, మండల కార్యదర్శి జె. మోహన్, మండల నాయకులు దానమన్న, అమాలి కార్మిక సంఘం నాయకులు చిన్న రాజు,సురేష్, చిరంజీవి లు సందర్శించి భవన నిర్మాణ కార్మికుల భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంజి బాబు కార్మికుల కుటుంబాలను పరామర్శించారు. ఎండి.అంజిబాబు మాట్లాడుతూ పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మట్టి పెల్లలు పడి ఇద్దరు భవనిర్మాణ కార్మికులు సోమన్న, మధులు చనిపోవడం బాధాకరమైన విషయమని, మధు, సోమన్నలు అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణంలో కార్మికులుగా పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. మధు కు ఈ మధ్యకాలంలో వివాహమైందని, సోమన్నకు ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నాడని, కార్మికుల మృతితో వారి కుటుంబాలు పోషించే పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రమాదవశాత్తు చనిపోయిన భవనిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో నిధులు లేక 2020 సంవత్సరం నుండి ప్రమాదాలకు గురైన భవనిర్మాణ కార్మికులకు ఎటువంటి బెనిఫిట్స్ రావడంలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులను , కేటాయించాలని డిమాండ్ చేశారు,,


నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు అంజిబాబు, మోహన్

జాతీయస్థాయి తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్

కర్నూలు జిల్లా నుంచి తైక్వాండోలో రాష్ట్రస్థాయి బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయిన క్రీడాకారులను , వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్‌ను కర్నూలు జిల్లా కలెక్టర్ బి.రంజిత్‌బాష అభినందించారు. కర్నూలులోని కలెక్టర్ చాంబర్‌లో బుధవారం క్రీడాకారులతో తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్ కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మంచి ప్రతిభచూపి పథకాలు సాధించాలని సూచించారు. ఈనెల 2,3 తేదీల్లో రాష్ట్ర స్థాయి 5వ ఎపి స్టేట్ క్యాడెట్ అండ్ జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ గుంటూరు జిల్లా తెనాలి వైశ్యవ్యామ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఇందులో క్యాడెట్ బాలికల విభాగంలో బి.లేఖ్య శ్రీచందన 168 క్యాటగిరీలో బంగారు పతకం సాధించింది. జూనియర్ క్యాటగిరీలో అండర్ 49 కేజీల విభాగంలో డి.సుగంధిని బంగారు పతకం సాధించింది. జూనియర్ బాలుర విభాగంలో ఎస్‌జి ఇర్ఫాన్ అహ్మద్ బంగారు పతకం సాధించాడు. పై ముగ్గురు మే నెలలో ఉత్తరఖండ్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎస్‌జి షేక్‌గోరెమహ్మద్ అద్‌నాన్ , కౌస్తుబ్ లకు బ్లాక్‌బెల్ట్ సర్టిఫికెట్స్ కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారటీ డిఎస్‌డిఒ భూపతి, క్రీడాకారులతల్లిదండ్రులు పాల్గొన్నారు.


తైక్వాండో క్రీడాకారులతో కలెక్టర్ రంజిత్‌బాష

పదవ తరగతి ఉత్తీర్ణులకు అభినందనలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర పాలక సంస్థ యాజమాన్యంలోని కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల ఎస్ఎపిక్యాంప్, కర్నూలు నందు 2024-25 విద్యా సంవత్సరంలో 183 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో ప్రథమ శ్రేణిలో 54 మంది, ద్వితీయ శ్రేణిలో 27 మంది, తృతీయ శ్రేణి లో 18 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 99 మంది తో 54శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 500 లకు పైగా పదిమంది విద్యార్థులు మార్కులు సాధించారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులు. ఎస్. చంద్ర వెంకట సాయి -581, డి. హారిక - 571, సి. మంజునాథ్ - 551. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు టి. వెంకటరెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటి ఛైర్మన్ డి. కుమార్ ,సభ్యులు సి. గీతా రాణి, వి.విజయలక్ష్మి , ఉపాధ్యాయులు డిఆర్. గోపాల్ రెడ్డి, ఎస్. అబ్దుల్ రవూఫ్ మియ్యా, ఎన్.హరిప్రసన్,జి.పార్థసారథి, సుగుణమ్మ, అశ్రపున్నిషాబి, సువర్ణ గౌరి, కృష్ణమోహన్, లక్ష్మీదేవి, శ్రీలత, మనోరంజని, సుజాత చంద్రకళాదేవి, మహాలక్ష్మి, నాగ లలిత, శైలజ, కౌసల్య, శివన్నారాయణ, విజయమ్మ, మేరీ సరోజ, రంజిత కుమారి, రూతమ్మ, శివకుమారి బాయి, రోజమ్మ, తదితర ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.



విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న హెచ్ఎం, ఛైర్మన్

రామకృష్ణ విద్యాలయంలో 90శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో మద్దూరు నగర లో ఉన్న రామకృష్ణ విద్యాలయం హై స్కూల్ నందు 10వ తరగతి 2024/25 సంవత్సరం 90శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు .అందులో ముఖ్యంగా ప్రథమ స్థానంలో మహేంద్ర 552 , ఈశ్వరి 549 , స్థితి శ్రీ 519 సాధించారు అని ఆ స్కూల్ కరెస్పాండెంట్ పి. సునీత ,హెడ్ మాస్టర్ జి మనోహర్ తెలిపారు.

భారీగా తగ్గిన పది ఫలితాలు

- 53 శాతంతో సరి

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని పదోతరగతి విద్యార్థులు ఉత్తీర్ణత శాతంలో ఈసారి ఫలితాల్లో భారీగా తగ్గిపోయింది. మండలంలో సంఘాల, సిబెళగల్, కంభదహాల్, బురాన్ దొడ్డి, మారం దొడ్డి, పోలకల్, కొత్తకోట, ముడుమాల, మోడల్ స్కూల్, గురుకుల, కెజిబివి వంటి పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు మొత్తానికి 700 మంది పరీక్షలు రాశారు. అందులో బాలురు 174,బాలికలు 199 మంది ఉత్తీర్ణులయ్యారు. దింతో 53శాతం తోనే మండలంలో సరి పెట్టుకోవడంతో ఉపాధ్యాయులకు, అందులోని మండల విద్యాధికారులకు కృషి నామమాత్రంగా ఉందని చర్చణీయాంసంగా మారింది. పదిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని, అందులో పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు గాని, ప్రత్యేక అవగాహన గాని విద్యార్థులకు తెలిపిన సందర్భాలు లేవు. ఇకనైనా వెనుక బడిన విద్యార్థులను ముందుకు నడిపించేలా మండల విద్యాధికారులు మేల్కొని విధుల్లో మెలకువలు పాటించాల్సిన అవశ్యకథ ఎంతయినా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మండల టాపర్లుగా గురుకుల, సంఘాల, బురాన్ దొడ్డి మండలంలో పదిలో గురుకుల విద్యార్థి బి.శరత్ కుమార్ 555 మార్కులు, సంఘాల హైస్కూల్ విద్యార్థిని బి.సుజాత 551 మార్కులు, బురాన్ దొడ్డి హైస్కూల్ విద్యార్థి బి.వినయ్ కుమార్ 548 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

పదవ తరగతి ఫలితాలలో 'నారాయణ' విజయభేరి



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ పి.రమాదేవి, తదితరులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ఉదయం 10గంటలకు విడుదల చేసిన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో స్థానిక కర్నూలు నగరంలోని నారాయణ పాఠశాల విదార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించి, విజ యదుందుభి మోగించారు. ఈ సందర్భంగా నారా యణ విద్యా సం స్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి విజయం సాధించిన విద్యార్థులకు, తల్లి దండ్రులకు, బోధనా సిబ్బందికి హృదయపూర్వక అభి నందనలు తెలిపారు. కర్నూలు జిల్లా నారాయణ పాఠశాలల ఎజిఎం రమేష్ కుమార్ , క్లస్టర్ ప్రిన్సిపల్ రామాంజి నేయులు, అన్వర్ బాషా , శ్రీనివాస రెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన అభి నందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో అబి నందించి, ఇంతటి ఘన విజయాలను సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పటిష్టమైన విద్యా ప్రణాళికా, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల చదువు విషయంలో అవసరమైన విషయాలతో పాటు, సందేహ నివృత్తి, టీచర్ల పర్యవేక్షణ, విద్యార్థుల సాధన పటిమతోనే ఈ అద్భుతమైన ఫలితాలు సాధించా రన్నారు.

కర్నూలు నారాయణ పాఠశాల విదార్థులు సాధించిన ఫలితాలు

597- ఒక్కరు, 596-ఒక్కరు, 595- ముగ్గురు, 594- ఇద్దరు, 593- ముగ్గురు, 592-ముగ్గురు, 591- నలుగురు, 590- ఒక్కరు చొప్పున మార్కులు సాధించారు. వెంకట కీర్తన(597), రిజ్వానా (596), రిషిత వర్షిణి (595), జలీల్ మహమ్మద్ (595), సనా స్రమాన్ (595), రిషిత సాయి (594), ఇమ్రాన్ నజీర్ (594), అదీప్ (593), సౌమ్య (593), అబ్రార్ (593), గగన దీపికా (592), హన్సిని (592), మిత్రవింద (592), సాదియా సుహాన్ (591), లిఖిత్ కష్ణా రెడ్డి (591), అనీల (591), నాగ సత్య శ్రీ (591), బాల లక్ష్మీ సునయన (590) మార్కుల వంటి అత్యుత్తమ ఫలితాలు సాధించితల్లిదండ్రులకే కాకుండా పాఠశాలకు కూడా మంచి పేరు తెచ్చారని కొనియాడారు.

ఫలితాల విశ్లేషణ: 590 మార్కులు సాధించిన వారు 2 18, 580 ఆ పైగా 53, 500 ఆ పైగా 300 మంది విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత, సత్యనారాయణ రెడ్డి, దినేష్ కుమార్ , అల్తాఫ్, నిజేంద్ర, అజీజ్, కో-ఆర్డినేటర్ శ్రీహరి, నాగార్జున రెడ్డి, భాగ్య లక్ష్మి , ఎఒలు, అకడమిక్ డీన్స్, బోధన , బోధనేతర సిబ్బంది పాల్గొని విజయాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రశంసించారు.

పది ఫలితాల్లో కేశవరెడ్డి విద్యార్థులప్రతిభ

౧.

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్


బుధవారం విడుదలైన ఎస్ఎస్‌సి ఫలితాల్లో కర్నూలు వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల ఐఐటి, మెడిసిన్ ఫౌండేషన్ విద్యార్థులు మరొకసారి విజయభేరిని మోగించిన సందర్భంగా అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలోని ఐఐటి మెడిసిన్ ఫౌండేషన్ ద్వారా వేల మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంతోపాటు కోకరికులం ఆక్టివిటీస్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఆ క్రమంలోనే ఎస్ఎస్‌సి 2024-25 ఫలితాల్లో నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలోని పి. తన్మయి గాయత్రి(597), షేక్ సుమేర (595) , పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి(595), ఎ. వెంకట అభినవ్ (593) యస్. సోహిని (593), కె. వైష్ణవి (593) , 1 నుండి 6 'స్టేట్" అత్యుత్తమ ర్యాంకులతో వరుసగా రెండవ హ్యాట్రిక్‌కి నాంది పలుకుతూ .... మరొకసారి విజయ విహారం చేశామన్నారు. ఈ సంవత్సరంలో తమ సంస్థ నుండి ఇద్దరు ఐఎఎస్‌లను అందించామని ఎంతో మంది డాక్టర్లు ఇంజనీర్లను తయారు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నార

కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించండి

ఆవాజ్ కమిటీ పిలుపు

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

కాశ్మీర్లో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిలో సుమారు 29 మంది దాకా ప్రాణాలు కోల్పోయారని, ఆ దాడిని, ఆవాజ్ నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. మానవతా దృక్పథం కలిగిన ,ప్రతి ఒక్కరు కచ్చితంగా దీన్ని ఖండించాలని, పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి షరీఫ్ అన్నారు. ఏ మత ఉన్మాద ఉగ్రదాడిని సహించేదే లేదని అవాజ్ కమిటీ నగర అధ్యక్షులు పి ఇక్బాల్ హుస్సేన్, నగర కార్యదర్శి ఎస్ ఎం డి షరీఫ్, నాయకులు డి అబ్దుల్ దేశాయ్ ఇంతియాజ్ లు ప్రజాస్వామ్యవాదులను లౌకికవాదులను ప్రజాతంత్ర వాదులను కోరారు. కాశ్మీరు పర్యాటక కేంద్రమని అనేక మంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారని , 29 మందికి పైగా అక్కడ పర్యటన నిమిత్తం వెళ్లార అన్నారు. అటువంటి వారిపైన ఉగ్రవాదులు కాల్పులు జరిపి 29 మంది ప్రాణాలను పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇటువంటి దాడులు జరగకుండా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడంలో విఫలమైందని వారు ఘాటుగా విమర్శించారు. ఈ దాడులకు పూర్తి నైతిక బాధ్యత, కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్‌షాదేనని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి గట్టి చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఏ మత ఉన్మాదం అయినా తలకెక్కితే ఇలాగే వ్యవహారం ఉంటదని వారు వివరించారు.



పదిలో 'ప్రతిభ' ఘనవిజయం


ప్రజాశక్తి-కర్నూలు కలెక్టర్

పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు కనబరిచి ప్రతిభ స్కూల్ అంటే విద్యార్థుల ప్రతిభకు చిరునామాగా నిలిచిందని పాఠశాల డైరక్టర్ ఎం.అరుణాచలం రెడ్డి కరస్పాండెంట్ సివి.శ్రీదేవి ఒక ప్రకటలో తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధించి విజయ పరంపరను కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా 2024-25 సి.కల్పన-579,బి. మమత- 576, ఎన్.గంగోత్రి-567, సి.ప్రియాంక - 563, వి.నందిని-562, యస్. కృపాసాగర్ 561, ఎస్.మధుర వాణి 523, పి. హసన్ వలి, కె.సాయి చరణ్ తేజ్ 518 మార్కులు, కె.శ్యామసుందర్ గౌడ్ 514, ఎన్.వేణు 511,ఎ. స్పందన 509, కె. యశ్వంత్ రాజ్ 508, ఎ. సుమంత్, పి.వాణి- 507 మార్కులు కె.జి. అజయ్ కుమార్ 505, పాటు మరెందరో ఉత్తమ మార్కులు సాధించారన్నారు. ఈ అభినందన సభలో సి.సుబ్బయ్య, ప్రభాకం ్శాస్త్రి, ఒవి.రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఫలితాలను చూసిన తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన వికాస్ విద్యానికేతన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో మద్దూరు నగర లక్ష్మి నగర్‌లోని వికాస్ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ యుగేంధర్ మాట్లాడుతూ తమ స్కూల్ లో దాదాపు 50శాతం విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు . 'పిల్లలకు ఏమి ఆలోచించాలో కాకుండా ఎలా ఆలోచించాలో నేర్పాలి' అనే ఆలోచన మీద ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పూర్తిస్థాయి ఎదుగుదల ఉంటాయయని బలంగా విశ్వసించడం వల్ల ఈరోజు ఈ విజయాన్ని అందుకున్నమని తెలిపారు .తమ స్కూల్ లో బి. మనో సాయి 592, ఎస్ బాలాజీ, ఎస్ ఎం.డి ఫజిల్ హుసేన్, వి జాస్మిన్ 587 ,ఎం లావణ్య 586, సి హెచ్ సాయి అభినయ 584,జి రేణుకా 576, ఎం రిషికా రాజ్ 568, ఎస్ సజియా భాను 565



వీరికి తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న పిబివి.సుబ్బయ్య

ఎస్ఎస్‌సి ఫలితాల్లో సాయి సుబ్బయ్య రవీంద్ర ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మాధవి నగర్‌లో రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు , రెవెన్యూ కాలనీలో రవీంద్ర టాలెంట్ స్కూల్స్ ఎస్ఎస్‌సి ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య తెలిపారు. పిబివి.సుబ్బయ్య మాట్లాడుతూ తమ విద్యార్థులు సిహెచ్. విజ్వల్ (584), పి.చరణ్ (579), మునవ్వర్ హుస్సేన్ (572), యస్. యశ్వంత్ (570), ఎం.అబ్దుల్ అఫాన్ (568), కె. తేజేశ్వర్ (568), కె. భవన(566), కె.జగన్(565), సి పార్వతమ్మ (563), కె. ఉమేష్ (555), ఎస్ రుహిన. మాహీన్ (553), బిజె. తరుణ్ (550), వీరితో పాటు 500 మార్కులకు పైగా 21 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలతో కార్పోరేట్లకు ధీటుగా నిలిచామని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ శారద దేవి, కోఆర్డినేటర్స్ బాలు, సుభద్ర, నాగేంద్ర, సౌజన్య, అక్తర్ బేగం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జిల్లాస్థాయి కరాటే పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

కుల మతాలకతీతంగా ఐక్యం చేసే క్రీడారంగం

జిల్లాస్థాయి ఉషూ కరాటే పోటీలను ప్రారంభించిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు జిల్లా పరిషత్

కుల మతాలకతీతంగా అందర్నీ ఏకం చేసే శక్తి కేవలం ఒక క్రీడా రంగానికి మాత్రమే ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు .కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఉషూ కరాటే పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా ఉషు సంఘం కార్యదర్శి టి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బి. శంకర్ శర్మ మాట్లాడుతూ తమ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు చిన్నతనం నుంచి వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల వారిలో యోగా, బ్రీథింగ్, వ్యాయామం, మెడిటేషన్, ఆత్మస్థైర్యం తదితర అంశాలు మిళితమై వారు ఆరోగ్యం మరింత మెరుగుపడేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కనిపించే ఏకైక దేశం మన దేశం మాత్రమేనని ఆయన వివరించారు .మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ భాషలు ఉన్నప్పటికీ అంతిమంగా వచ్చేటప్పటికి భారతీయులు గానే పిలువబడతారని చెప్పారు. క్రీడల్లో ఎవరు ఏ స్థాయిలో ప్రతిభ కనబరిచినా వారిని భారతీయుడని మాత్రమే సంబోధిస్తారని, ఇది మన దేశానికి మాత్రమే ప్రత్యేకమని చెప్పారు. ప్రస్తుత వేసవి కాలంలో కలుషిత నీరు తాగడం వల్ల డయేరియా, హెపటైటిస్, జాండీస్, టైఫాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు కాచి వడబోసిన స్వచ్ఛమైన మంచినీటిని తాగడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండల వేడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎండ వేడిమికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ వేడికి గురైతే వడదెబ్బ వంటి ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. క్రీడలు సాధన చేసే చిన్నారులు కూడా సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో క్రీడలను సాధనం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు.

విజయభేరి మోగించిన గుడ్ షెప్పర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



స్థానిక కల్లూరు మండలంలోని విఠల్ నగర్ లో 10వ తరగతి ఫలితాలలో గుడ్ షెప్పర్డ్ విద్యార్థులు అద్భుత విజయంసాధించారు. సి. సాయి రుషి - 587/600, సి. వైష్ణవి 582/600, ఎస్.అబ్దుల్లా 580/600 ఎస్. సమీర్ అహమ్మద్- 572/600, జి. పూజిత 567/600, ఎస్. అస్లామ్ 564/600. ఈ విధంగా మొత్తం 42 మందికి గాను 20 మంది విద్యార్థులు 500 పైనా, 400 పైన 12 మంది విద్యార్థంలు విజయం సాధించారు. ఇందుకు గాను పాఠశాల యాసామాన్యం అభినందన కార్యక్రమం నిర్వహించి పాఠశాల కరెస్పాండెట్ డి. మినెల్లా మరియూ పిన్సిపాల్ డి. మొహారున్నిస్సా పాల్గొని ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థలను, సహకరించిన తల్లితండ్రులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

అబ్దుల్ కలాం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ పరీక్షలకు దాదాపుగా 43 మంది విద్యార్థులు రాయగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో 590 మార్కులకు పైగా సాధించిన వారు ఇద్దరు,580 మార్కులకు పైగా సాధించిన వారు 11 మంది550 మార్కులకు పైగా సాధించిన వారు 33 మంది విద్యార్థులు, 500 మార్కులు సాధించిన వారు దాదాపుగా 42 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.విజయలక్ష్మి మాట్లాడుతూ సాయి లికిత 595, సుహురుతి 591, చక్రధర్ 588 మార్కులు సాధించినట్లు తెలిపారు. మరోసారి తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు. ఇంతటి ఫలితాలను సాధించడానికి కారకులైన ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

పహల్గాం ఉగ్ర దాడికి ఖండన

వైసిపి మాజీ ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



వహాల్గాం ఉగ్రవాద దాడిని వైసిపి మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా అభివర్ణించారు. ముష్కర మూకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని చెప్పారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకుకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హఫీజ్‌ఖాన్ అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. క్షతగాత్రులందరికీ న్యాయం చేయాలని కోరారు.

సెయింట్ జోసఫ్ విద్యాలయలో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సెయింట్ జోసఫ్ విద్యాలయ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల నుండి 20 మంది విద్యార్థులకు గాను 19 మంది ప్రథమ శ్రేణిలోను ఒకరు రెండవ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని అందులో 500 మార్కుల పైన 10మంది, 400 మార్కుల పైన 8 మంది 300 మార్కుల పైన ఇద్దరు విద్యార్థులు మార్కులు సాధించారు.



జోయాలుక్కాస్‌లో అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

విజయవంతంగా అక్షయ తృతీయను జరుపుకుంటున్న జోయాలుక్కాస్ 'గోల్డెన్ ప్రాస్పెరిటీ' ఆఫర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా వినియోగదారులకు బంపర్ గిఫ్ట్‌లు అందించనుందని కర్నూలు స్టోర్ మేనేజర్ టి.లింగేష్ , మార్కెటింగ్ ఇంచార్జి వెంకట్ నాయుడు ప్రజాశక్తితో తెలిపారు.డైమండ్, అన్ కట్ డైమండ్, ప్లాటినం జ్యులరీ రూ.1,50,000 లేదా ఆపైన కొనుగోలు పైన 1 గ్రాము 24కె గోల్డ్ బార్ లేదా లక్ష్మీ విగ్రహం ఉచిత్రం, రూ.75,000 ఆ పైన కొనుగోలు పై 500 మిల్లీ గ్రాములు 24కె గోల్డ్ బార్ ఉచితం , బంగారు ఆభరణాలు రూ.75,000 మినిమమ్ కొనుగోలు పై 200 మిల్లీ గ్రాములు 22కె. గోల్డ్ కాయిన్ ఉచితం, రూ.10,000 ఆపైన కొనుగోలు పై ఐదు గ్రాములు సిల్వర్ కాయిన్ ఉచితం. పది శాతం ముందస్తుగా చెల్లించి గ్యారెంటీడ్ గోల్డ్ ప్రొటెక్షన్ పొందండి. ఈ ఆఫర్లు 30 ఏప్రిల్ 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు.

పది ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. బుధవారం వెంకటరమణ కాలనీ బ్రాంచి శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఎజిఎం సురేష్ పాల్గొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని ఎ.నేహ 596 మార్కులు సాధించి కర్నూలు జిల్లా రెండవ టాపర్‌గా నిలిచారని చెప్పారు. 580 మార్కులకు పైగా 8 మంది విద్యార్థులు, 570 పైగా 9 మంది, 550 పైగా 39 విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతతో ఘన విజయం సాధించినట్లు చెప్పారు. పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, డీన్ రాజేష్ రెడ్డి, ఎఒ పరమేశ్వర రెడ్డి, మద్దిలేటి, విజయకుమార్, రంగస్వామి, రామకృష్ణా రెడ్డి, ఉపాధ్యాయ బృందం శ్రీలత, ప్రవల్లిక, వినోద్, నాగేంద్ర, చంద్రశేఖర్, నాగరాజు, విశ్వనాథ్, కలీద్ తదితరులు పాల్గొనారు.



596 మార్కులు సాధించిన ఎ.నేహను అభినందిస్తున్న ఎజిఎం సురేష్

కర్నూలు అన్నిబ్రాంచీలలో ఫలితాల వివరాలు

మొత్తం 600 మార్కులకు గాను కర్నూలు జిల్లాలో అత్యధిక మార్కులు 597/1, 596/4, 595/1, 594/3, 593/3, 592/4, 591/10 సాధించిన మా విద్యార్థులు, 590 పైన మార్కులు 31 మంది సాధించారు. 580 పైన మార్కులు 123 మంది సాధించారు. 575 పైన మార్కులు 171 మంది సాధించారు. 550 పైన మార్కులు 373 మంది సాధించారు. 500 పైన మార్కులు 692 మంది సాధించారని ఆయన తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కృషి చేసిన ప్రిన్సిపల్స్‌కు, కోఆర్డినేటర్స్‌కు, డీన్లకు, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి శ్రీ చైతన్య కర్నూలు జిల్లా ఎజిఎం సురేష్ , అర్ఐలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎస్‌సి ఫలితాలలో రవీంద్ర ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రవీంద్ర పాఠశాలల విజయ ప్రభంజనం కొనసాగించింది. మొత్తం 600 మార్కులకు జి ధరణి(594), ఏ. తేజస్వి (594) మార్కులతో ప్రథమస్థానం పొందగా...., ఎస్.కీర్తన(592), కె.పవన్ ‌సమార్‌ఆచారి (591)..... మీనాక్షి బాయ్(590), యశ్విత చౌదరి(590), శివ సాయి కేశవ (590)అనే విద్యార్థులు ఉత్తమ మార్కులు పొందారు 550 కి పైగా 77 మంది, 500 మార్కులకుపైగా 127 మంది 450 కి పైగా 161 విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య , చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ చైర్మన్ జి వంశీధర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా జి పుల్లయ్య మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో మొదటి మెట్టు అని అందుకు తగిన కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించిన మిమ్ములను చూస్తూ ఉంటే నాకెంతో గర్వంగా ఉందన్నారు. ఇష్టంతో కూడిన కష్టం మనకు మంచి దారి చూపుతోందన్నారు చైర్మన్ జివిఎం. మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దృఢ సంకల్పంతో కష్టపడి చదివితే మార్కులు సాధించడం గొప్పేమీ కాదన్నారు. ప్రణాళికా బద్ధంగా నిర్లక్ష్యం చేయకుండా చదివితే ప్రతిదీ మనకు సాధ్యమే అన్నారు. భవిష్యత్తు ఎంతో ఆహ్లాదంగా ఉండాలంటే నేడు మనకు కష్టం తప్పదని, మెదడును నిరంతరం పరుగులు పెట్టించాలన్నారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మో హన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రవీంద్ర విద్యార్థులు ఒక కొత్త చరిత్రను తిరగ రాస్తూ తమకు తామే పోటీగా నిలుస్తున్నామన్నారు. అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషిచేసిన టీచర్లను ప్రత్యేకంగా అభినం దించారు.



పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులో చైర్మన్ జివిఎం.మోహన్, ఉపాధ్యాయులు



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో చైర్మన్ మోహన్

సమానత్వ సాధనకు ఐక్యంగా పోరాడుదాం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమాజంలో కులవివక్ష, స్త్రీ, పురుష సమాన హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదామని ఐద్వా నాయకులు పిలుపునిచ్చారు. కర్నూలు నగరం 30 వార్డు శరీన్ నగర్ దళితవాడలో ఐద్వా బృందం పర్యటించింది. ఐద్వా సీనియర్ నాయకులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు మాట్లాడుతూ రోజు రోజుకు దేశంలో,రాష్ట్రంలో దళితులపై వివక్ష, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇప్పటికీ కూడా చాలా గ్రామాలలో దళితులను అంటరాని వారిగా చూస్తున్నారన్నారు. రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందని, అగ్రవర్ణాలు ఉన్నచోట దళితులు రాకూడదని నిబంధనలతో సమాజంతో సంబంధం లేకుండా వారు బతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కుల, మతాలతో సంబంధం లేకుండా ప్రజలు కలిసి బతకాలన్న అంబేద్కర్ రాజ్యాంగనికి భిన్నంగా వారి బతుకులు కొనసాగుతున్నాయని తెలిపారు. సమాజంలో సమానత్వ సాధనకై ఐద్వాగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తామన్నారు. స్థానికంగా ప్రజలు డ్రైనేజీ సమస్య, మంచినీళ్ల పైప్ లైన్ సమస్యలను ఐద్వా బృందం దృష్టికి తెచ్చారని, ఈ సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజలతో కలిసికృషి చేస్తామన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు పిఎస్.సుజాత, న్యూసిటీ అధ్యక్ష, కార్యదర్శులు ధనలక్ష్మి, అరుణ, ఓల్డ్ సిటీ కార్యదర్శి బంగి పద్మ, సరస్వతి స్థానిక వార్డు నాయకురాలు ఎం.ఉమా, ఎం.రాధా, సావిత్రి, కెవిపిఎస్ న్యూసిటీ అధ్యక్షులు జి.ఏసు, కెవిపిఎస్ వార్డు నాయకులు కెపెద్ద మధు, పి.హుస్సేన్, ఎస్.జనులుదీన్ తదితరులు పాల్గొన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి బి.లీలా వెంకటశేషాద్రి

ట్రాన్స్ జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్ధి ఆదేశాల మేరకు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం న్యాయ సేవ సదన్‌లో ట్రాన్స్‌జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ట్రాన్స్‌జెండర్ల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలిశారు. వారికి ఐడి కార్డ్స్ టిజి ఐడిల నేషనల్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొంటే వస్తాయని తెలిపారు. కొంతమంది ట్రాన్స్ జెండర్స్ తమకు ఐడి కార్డ్స్ , రేషన్ కార్డులు లేవని జడ్జి , దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్డ్స్ లేనందువలన తమకు పింఛన్లు రావడం లేదని తెలిపారు. వీరి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వికలాంగులు , ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్‌కు ఉన్న వివిధ గవర్నమెంట్ పథకాల గురించి వారికి వివరించారు. ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ బ్యాంకుల నుండి ఆన్‌లైన్‌లో లోన్లు ఎలా తీసుకోవాలో వాటి గురించి కూడా వివరించారు. ఎస్‌సి కార్పొరేషన్ లోన్ కావాలనుకున్నవారు ఈనెల 14 నుంచి వచ్చే నెల 13 లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వారికి సబ్సిడీ కూడా లభిస్తుందని తెలిపారు. ప్యానల్ న్యాయవాది హేమలత మాట్లాడుతూ న్యాయ సహాయం లభించడంలో తోడ్పడుతానని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల లీడర్లు వీణారెడ్డి, శ్రీవాణి, పావని, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు

-కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కర్నూల్ కల్చరల్



మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు అని కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యమంత్రి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం ముఖ్యఅతిథిగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు వచ్చి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి ఫలాలను ముందుకు తీసుకు వెళ్తున్నారు. తాను రికార్డు స్థాయిలో 24 సంవత్సరాలు టిడిపి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశానని ఆయనతో పనిచేయడం ఒక అదృష్టం అన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కళాకారులు ఆయన జన్మదిన ఉత్సవాలను జరపటం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య మాట్లాడుతూ కర్నూలు అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్ర టిజి. భరత్‌కృషి చేస్తున్నారన్నారు. వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమలు నెలకొల్పటం ముఖ్యమంత్రి ఉద్దేశ్యం ఉన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఓబులయ్య స్వాగతం పలుకుతూ గత నాలుగు రోజుల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు ప్రతిరోజు కళా రంగంలో కృషి చేసిన కళాకారులకు సత్కారం చేస్తున్నామన్నారు. అనంతరం కరణం సురేష్ మెమోరియల్ ఆర్ట్స్ గుంటూరు వారు కె.రామకృష్ణ దర్శకత్వంలో తరమి వెళ్ళిపోతున్నది సాంఘిక నాటికను ప్రదర్శించారు. ఇందులో రామకష్ణతో పాటు డాక్టర్ శ్రీజ సాదినేని కరణం సరిత నల్లక శ్రీధర్ పోగతి నాగేశ్వరరావు తదితరులు వివిధ పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారు. కళాక్షేత్రం కార్యవర్గం ఇల్లూరు లక్ష్మయ్య ను సోమిశెట్టి వెంకటేశ్వర్లు సత్కరించింది.

నేడు శాస్త్రీయ జానపద సినిమా సంగీత విభావరి

గురువారం ఐదో రోజు సాయంత్రం 6 టీజీవి కళాక్షేత్రంలో జానపద సినిమా సంగీత విభావరిని సుధారాణి ఎస్ మహమ్మద్ మియా నిర్వహిస్తున్నట్లు పత్తి ఓబులయ్య తెలిపారు ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి హాజరవుతారన్నారు.



కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం, బైసాన్ ప్రాంతంలో భారతీయ పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఈరోజు మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అమ్మ హాస్పిటల్ సర్కిల్ వరకు క్యాండిళ్లతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి పార్టీ టిడిపి,బిజెపి,జనసేన పార్టీ అర్బన్ వార్డుల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జ్యోతిబాపూలే విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి- వెల్దుర్తి

పదో తరగతి ఫలితాల్లో మహాత్మాజ్యోతిబాపూలే విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. జి.హాసిని 592, టి.కేశమ్మ 590, ఎం.ఆశ్రిత వర్షిణి 590 మార్కులు సాధించి మొదటి, రెండుస్థానాల్లో నిలిచారు. బి.దివ్యబాయి584 (అంబేద్కర్ గురుకులం) కె.కనిషా 584 (జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్) మూడో స్థానంలో నిలిచారు.మండలంలో మహాత్మాజ్యోతిబాపూలే స్కూల్ 98.61శాతం మొదటి స్థానం, రెండవస్థానం 96.15శాతం ఎపిఎస్ఇడబ్ల్యుఆర్ఎస్ (అంబేద్కర్ గురుకులు), వెల్దుర్తి బిసి హాస్టల్ 96.84, జడ్పీహెచ్ఎస్(బాలికలు) 83.92శాతం ఉత్తీర్ణత సాదించాయి. వెల్దుర్తి జడ్పీబాలుర పాఠశాల 26.19 శాతం ఉత్తీర్ణతతో చివరిస్థానంలో నిలిచింది. వెల్దుర్తి మండలం మొత్తం 61.73 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గతేడాది వెల్దుర్తి మండలం 45 శాతం ఉత్తీర్ణత వచ్చింది.మహాత్మాజ్యోతిబాపూలే విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ శభాన, విద్యాకమిటీ చైర్మన్ నాగసురేంద్రలు అభినందించారు. అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన, బిసిగర్ల్స్ హాస్టల్ వెల్దుర్తి వార్డెన్ శైలజ, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చం ద్రావతి, విద్యాకమిటీ చైర్మన్ రాజేశ్‌లు అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణత శాతం పెరుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎంఇఓలు ఇందిర, రమేశ్ అభినందనలు తెలిపారు.



జి.హాసిని 592,



టి.కేశమ్మ 590



అశ్రిత వర్షిణి 590

'శ్రీ గురురాజా' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో నంద్యాల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారని స్కూలు డైరెక్టర్ పి.షావల్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 597 మార్కులు సాధించిన వైవిఎస్ నర్సిరెడ్డి, 595 మార్కులు సాధించిన తిరుమలేశ్వర్ రెడ్డి, 591 మార్కులు ఎస్ అబ్దుల్ ఇఫ్మాన్‌తో పాటు 590 మార్కులు అత్యధికంగా సాధించారని తెలిపారు. 590 పైగా ఆరుగురు, 580 పైగా 33 మంది, 550 పైగా 109 మంది, 500 పైగా 256 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ పి.షావల్‌రెడ్డి

సెయింట్ లూడ్స్ విద్యార్థులు వందశాతం విజయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాధవీ నగర్ లోని సెయింట్ లూడ్స్ పాఠశాల విద్యార్థులు 2024-2025 పదవ తరగతి ఫలితాలలో 100శాతం విజయం సాధించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వేల్పుల సుదర్శన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.564 మార్కులు సాధించి శ్రీదర రాఘవేంద్ర భరత్ ప్రథమంలో నిలవగా,552 మార్కులతో మొల్ల సన అఫ్రీన్, 545 మార్కులత్ గాంగళ్ళ ప్రశాంత్ ఇలా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు 14 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు.

లిటిల్ హార్ట్స్ స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ విష్ణుటౌన్షిప్‌లో ఉన్నలిటిల్ హార్ట్స్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు ఫలితాల్లో చరిత్ర సృష్టించారు... సాయి ప్రసన్న 591, మహేష్ 560, చైతన్య 557, హర్షిత 554, షణ్ముఖ 547, జోషితా 547, హనీఫ్ 545, ఫర్హానా 528, జోష్నా 511, మార్కులు సాధించారని కరెస్పాండెంట్స్ టి. నీలిమా విద్యార్థులను అభినందించారు, ఇంతటి ఘనవిజయాన్ని సాదించడానికి కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను కరెస్పాండెంట్ టి. రాఘవేంద్ర ,ఇన్చార్జ నాగలక్ష్మి అభినందించారు.

షేక్స్‌పియర్ సేవలు మరువలేం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఆంగ్ల సాహితీ రంగానికి షేక్స్‌పియర్ చేసిన సేవలు మరువలేని వని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సమీవుద్దీన్ ముజామిల్ అన్నారు. బుధవారం క్లస్టర్ యూనివర్సిటీ కెవిఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ముఖ్య అతిథిగా ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సమీవుద్దీన్, ముజామిల్ మాట్లాడుతూషేక్స్‌పియర్ అంటేనే ఆంగ్ల భాష గుర్తుకొస్తుందని ఆయన ఆనాడు ఆంగ్లంలో రచించిన కథనాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాటి గురించి విద్యార్థులు తెలుసుకుంటే భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. షేక్స్‌పియర్ సమాజానికి ఉపయోగపడే కథలు రచించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేవికారాణి, ఆంగ్ల శాఖ విభాగాధిపతి డాక్టర్ ఎస్ఎం బాష, ఆంగ్ల శాఖ అధ్యాపకులు లలిత, సోనీ, జ్యోతి, ఇతర అధ్యాపకులు నాజీరుద్దీన్, కాజా మొయిద్దీన్, ముజమిల్, షరీఫ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

28న వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేక ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ప్రజానీకానికి ఆవాజ్ కమిటీగా వక్ఫ్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని కోరుతూ భారీ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తమ నిరసనను తెలియజేయాలని ఆవాజ్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి షరీఫ్ నగర నాయకులు డి.అబ్దుల్ దేశాయ్, ఇంతియాజ్‌లు ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేసే వరకు ముస్లిం పర్సనల్ లా బోర్డు, జాయింట్ యాక్షన్ కమిటీ, ఏ పిలుపు ఇచ్చినా అందులో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న సోమవారం, ఉదయం 9 గంటలకు ఇస్లామీయ అరబిక్ కాలేజ్ నుండి ,ధర్వేశ్ ఖాద్రి ,వడ్డే గేరి ,కిడ్స్ వరల్డ్ పార్కు,రాజ్ విహార్, మీదుగా పోయి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగుతుందని తెలిపారు. నగరంలో ఉండే మైనారిటీ సోదరులతో పాటు, రాజ్యాంగా ప్రియులు, ప్రజాస్వామ్య వాదులు ,న్యాయ కోవిదులు, మేధావులు, లౌకికవాదులు, ప్రజాతంత్ర వాదులు, ప్రతి ఒక్కరు కూడా ఈ ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు.



డి.ప్రియాంక 556,



ఎస్.ప్రసన్న లక్ష్మి 554,



సి.రేణుక 547

ఉత్తమ ఫలితాలు కనబరిచిన కాకతీయ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్: పదవ తరగతి ఫలితాల్లోకర్నూలు మద్దూర్‌నగర్‌లోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఇ. సుమతి , హెడ్ మాస్టర్ కె.రామస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. డి.ప్రియాంక 556,ఎస్.ప్రసన్న లక్ష్మి 554,సి.రేణుక 547 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.

ప్రజానాట్యమండలి కళాకారుల పిల్లలకు అభినందన

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రజానాట్యమండలి కళాకారుల పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంపీ బసవరాజు, ఇ. రాజులు అభినందనలు తెలిపారు. బుధవారం ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో కేక్ కట్ చేసి ఆనందం పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్కూల్ బ్యాగులను బహూకరించారు. ఈ సందర్భంగా ఎంపీ బసవరాజు మాట్లాడుతూ డప్పు సుబ్బరాయుడు కూతురు చరిత కల్లూరు కెజిబివి హైస్కూల్లో పదవ తరగతి చదివి 541 మార్కులు, లోకేష్ కూతురు తేజేశ్వరి ఎస్ఎపి క్యాంప్ కట్టమంచి రామలింగారెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు పదవ తరగతిలో 498 మార్కులు, నాగ సుంకన్న కుమారుడు ప్రణయ్ 530 మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియజేసి భవిష్యత్తు లో మరెన్నో ఉత్తమ చదువులు చదివి తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నోమేశ్వరి, సరిత, సుబ్బరాయుడు, నాగ సుంకన్న, లోకేష్ లు పాల్గొన్నారు.



